www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -220 బుధవారం 12 నవంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

## జూబ్లీహిల్స్‌లో పోలింగ్ 47.16 శాతం





- జూబ్లీహిల్స్‌లో ముగిసిన పోలింగ్
- సాయంత్రం వరకు 47.16 శాతం పోలింగ్
- క్యూ లైన్‌లో ఉన్న వారికి ఓటేసే అవకాశం
- షేక్‌పేట డివిజన్‌లో పోలీసుల లాఠీ-ఛార్జి
- పలువురు ఎమ్మెల్యేలపై కేసు నమోదు

హైదరాబాద్, **నవంబర్11ప్రజావినికిడి,** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. ఓటర్లు పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో పోలింగ్ శాతం తక్కువగా నమోదయ్యింది. గత పక్షం రోజులుగా హోరాహోరీ ప్రచారం చేసి, ఓట్లను అర్థించిన ఓటర్లు పెద్దగా స్పందించ లేదు. ఉదయం నుంచి మందకొడిగా సాగిన పోలింగ్ పక్రియ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. పోలింగ్ సమయం ముగిసే నాటికి క్యూలైన్లలో నిల్చున్న వారందరికీ ఓటేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు.

మిగతా 2లో.

## సూత్రధారులను వదిలిపెట్టం

### ఢిల్లీ పేలుడు కేసును ఎన్ఐఏకి అప్పగించిన కేంద్ర హోంశాఖ



- 13కి చేరిన మృతుల సంఖ్య, 25 మందికి గాయాలు
- పేలుళ్లకు పుల్వామాతో సంబంధాలున్నట్లు అనుమానాలు
- కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఉన్నతస్థాయి భద్రతా సమీక్ష
- సూత్రధారులను వదిలిపెట్టబోమని స్పష్టం చేసిన ప్రధాని
- రాజధాని వ్యాప్తంగా హై అలర్ట్, భద్రత కట్టుదిట్టం

**ఢిల్లీ, నవంబర్11ప్రజావినికిడి,**

దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన కారు బాంబు పేలుడు కేసు దర్యాప్తును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారికంగా స్వీకరించింది. ఈ దుర్ఘటనలో మృతుల సంఖ్య 13కి పెరిగింది. మరో 25 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. పేలుడు ఘటన

మిగతా 2లో.

## భారత్‌తో ఒప్పందానికి చాలా దగ్గరలో ఉన్నాం



- : ట్రంప్ కీలక ప్రకటన
- గత ఒప్పందాల కంటే ఇది భిన్నమైందని, న్యాయబద్ధంగా ఉంటుందని వెల్లడి
- ప్రధాని మోదీతో తనకు అద్భుతమైన సంబంధాలున్నాయని వ్యాఖ్య

భారత్‌తో వాణిజ్య ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం ఖరారుకు చాలా దగ్గరలో ఉన్నామని ఆయన వెల్లడించారు. గతంలో జరిగిన ఒప్పందాలకు ఇది పూర్తిగా భిన్నంగా, ఇరు పక్షాలకు న్యాయం చేకూర్చేలా ఉంటుందని స్పష్టం చేశారు. అందరికీ ప్రయోజనం కలిగించేలా ఈ ఒప్పందం రూపుదిద్దుకుంటోందని ట్రంప్ తెలిపారు.

మిగతా 2లో.

## ఓటెత్తిన బీహార్

- రెండోవిడతలో 67.14 శాతం పోలింగ్
- రాష్ట్ర చరిత్రలోనే రికార్డు స్థాయిలో ఓటింగ్



2లో.

## పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ లో ఆత్మాహుతి దాడి...

- ఇస్లామాబాద్ జ్యుడీషియల్ కాంప్లెక్స్ వద్ద భారీ పేలుడు
- ఈ ఘటనలో 12 మంది మృతి, 20 మందికి పైగా గాయాలు
- మృతుల్లో అత్యధికులు న్యాయవాదులేనని గుర్తింపు
- ఈ దాడితో తమకు సంబంధం లేదని ప్రకటించిన టీటీపీ



ఇస్లామాబాద్**నవంబర్11ప్రజావినికిడి,**

పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ భారీ పేలుడుతో దద్దరిల్లింది. మంగళవారం నాడు నగరంలోని జ్యుడీషియల్ కాంప్లెక్స్ సమీపంలో జరిగిన శక్తిమంతమైన పేలుడులో కనీసం 12 మంది ప్రాణాలు కోల్పోగా,

మిగతా 2లో.

## హిందువుల విశ్వాసాలతో ఆడుకోవద్దు



- సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలంటూ పవన్ కల్యాణ్ ట్వీట్
- తిరుపతి లడ్డూ కేవలం ప్రసాదం కాదు, ఉమ్మడి భావోద్వేగం అని వెల్లడి

**అమరావతి, నవంబర్11ప్రజావినికిడి,**

సనాతన ధర్మాన్ని, హిందువుల మనోభావాలను పరిరక్షించేందుకు 'సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు'ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రపంచవ్యాప్త హిందూ

మిగతా 2లో.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..ఆరుగురు మావోయిస్టుల మృతి

- మృతుల్లో ఇంద్రావతి నేషనల్ పార్కు ఏరియా కమిటీ ఇన్‌చార్జి బుచ్చన్న.. పాపారావు భార్య ఊర్మిళ?
- తప్పించుకున్న మద్దేడు ఏరియా కమిటీ కమాండ్ పాపారావు?



చర్ల/చింతూరు, **నవంబర్11ప్రజావినికిడి,** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా ఇంద్రావతి నేషనల్ పార్కు అడవుల్లో మంగళవారం ఉదయం మావోయిస్టులు, కేంద్ర బలగాలకు మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. నేషనల్‌పార్క్ అటవీ ప్రాంతంలో దాదాపు 25మంది మావోయిస్టులు సంచరిస్తున్నారన్న సమాచారంతో బీజాపూర్, దంతెవాడ జిల్లాలకు చెందిన డీఆర్‌జీ, ఎస్టీఎఫ్ బలగాలు**మిగతాది** 2లో...

## అశ్రునయనాల మధ్య అందెశ్రీ అంత్యక్రియలు

### పాడెమోసి ప్రేమ చాటుకున్న సిఎం రేవంత్



- హాజరైన పలువురు నేతలు..మంత్రులు..కళాకారులు
- పోలీసుల గౌరవ వందనం మధ్యఅంత్యక్రియలు పూర్తి
- అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తాం
- ఆయన పేరు శాశ్వతంగా నిలిచేలా ప్రయత్నిస్తా
- పద్మశ్రీ కోసం గతంలోనే కేంద్రానికి లేఖ రాసా
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,**నవంబర్11ప్రజావినికిడి,**

అశ్రు నయనాల మధ్య ప్రకృతి కవి, రచయిత అందెశ్రీ అంత్యక్రియలు ముగిశాయి. ప్రభుత్వ అధికారిక లాంఛనాల నడుమ ఘట్‌కేసర్‌లోని ఎన్ఎఫ్‌సీ నగర్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. పోలీసులు మూడుసార్లు గాలిలోకి కాల్పులు జరిపిన తర్వాత అంతిమ సంస్కారాలు నిర్వహించారు. **మిగతా** 2లో...

## కల్తీ నెయ్యి కేసు... వైవీ సుబ్బారెడ్డికి సిట్ నోటీసులు

- తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ కేసులో దర్యాప్తు వేగవంతం
- టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి సిట్ నోటీసులు జారీ
- ఈ నెల 13వ తేదీన విచారణకు హాజరు కావాలని ఆదేశం
- సుబ్బారెడ్డి హయాంలోనే కల్తీ నెయ్యి సరఫరా జరిగిందన్న ఆరోపణలు



2లో.

## వరదబాధితులకు ప్రభుత్వం సాయం

### రూ.12.99 కోట్లు విడుదల

హైదరాబాద్, **నవంబర్11ప్రజావినికిడి,** మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన వరద బాధితుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వరద బాధిత కుటుంబాలకు రూ.12.99 కోట్లు తక్షణ సాయం అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. మొంథా తుఫాను ప్రభావంతో ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాలో భారీ వర్షాలు కురిసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు తక్షణ సాయం అందిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలతో దెబ్బతిన్న ఇళ్ళకు రూ.15,000 చొప్పున సాయం **మిగతాది** 2లో...

# పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ లో ఆత్మాహుతి దాడి...

20 మందికి పైగా గాయపడ్డారు. మృతుల్లో అత్యధికులు న్యాయవాదులేనని పాక్ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఇది ఆత్మాహుతి దాడి అని భావిస్తున్నారు. స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో కోర్టు గేటు వద్ద పార్క్ చేసి ఉన్న ఓ కారులో ఈ పేలుడు సంభవించింది. ఇది అత్యంత రద్దీగా ఉండే సమయం కావడంతో ప్రాణనష్టం ఎక్కువగా జరిగింది. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, కారులోని గ్యాస్ సిలిండర్ పేలడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని భావిస్తున్నా, ఇది ఆత్మాహుతి దాడి అయి ఉండొచ్చని కూడా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ పేలుడు తీవ్రతకు చుట్టుపక్కల పార్క్ చేసిన అనేక వాహనాలు ధ్వంసమయ్యాయి. సుమారు 6 కిలోమీటర్ల దూరం వరకు పేలుడు శబ్దం వినిపించినట్లు స్థానికులు తెలిపారు. "నేను నా కారు పార్క్ చేసి కాంప్లెక్స్‌లోకి వెళుతుండగా, గేటు దగ్గర పెద్ద శబ్దం వినిపించింది. అక్కడ రెండు మృతదేహాలు పడి ఉన్నాయి. అనేక కార్లు మంటల్లో కాలిపోతున్నాయి" అని రుస్తుమ్ మాలిక్ అనే న్యాయవాది ఏఎఫ్‌పీ వార్తా సంస్థకు వివరించారు. ఈ ఆత్మాహుతి దాడిని పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ పేలుడుకు కొన్ని గంటల ముందే దక్షిణ వజీరిస్థాన్‌లో పాక్ భద్రతా దళాలు ఓ ఉగ్రకుట్రను భగ్నం చేశాయి. వానాలోని కేడెట్ కాలేజీపై తెహ్రీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులు చేయబోయిన దాడిని భద్రతా దళాలు అడ్డుకుని, ఇద్దరు ఉగ్రవాదులను హతమార్చాయి. 2014లో పెషావర్‌లోని ఆర్మీ స్కూల్‌పై జరిగిన తరహా దాడినే పునరావృతం చేయాలని ఉగ్రవాదులు ప్రయత్నించారని పాక్ సైన్యం వెల్లడించింది. ఆనాటి దాడిలో 154 మంది ప్రాణాలు కోల్పోయారు. గత కొంతకాలంగా పాకిస్థాన్ టీటీపీ ఉగ్రవాదుల నుంచి తీవ్ర ముప్పును ఎదుర్కొంటోంది. ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్లు అధికారంలోకి వచ్చిన తర్వాత పాక్‌లో టీటీపీ కార్యకలాపాలు పెరిగాయి. టీటీపీ నాయకులకు ఆఫ్ఘనిస్థాన్ ఆశ్రయం కల్పిస్తోందని ఇస్లామాబాద్ ఆరోపిస్తుండటంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి.

## హిందువుల విశ్వాసాలతో ఆడుకోవద్దు

సమాజానికి కేవలం పుణ్యక్షేత్రం మాత్రమే కాదని, అదొక పవిత్రమైన ఆధ్యాత్మిక గమ్యస్థానం అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ, "తిరుపతి లడ్డూ కేవలం ఒక స్వీట్ కాదు, అది మనందరి ఉమ్మడి భావోద్వేగం. స్నేహితులు, కుటుంబ సభ్యులు, చివరికి అపరిచితులతో కూడా మనం ఆ ప్రసాదాన్ని పంచుకుంటాం. ఎందుకంటే, అది మన సామూహిక విశ్వాసానికి, ప్రగాఢ భక్తికి ప్రతీక" అని వివరించారు. ఏటా సగటున 2.5 కోట్ల మంది భక్తులు తిరుమలను సందర్శిస్తారని గుర్తుచేశారు. "సనాతనుల మనోభావాలను, ఆచారాలను ఎగతాళి చేసినప్పుడు లేదా కించపరిచినప్పుడు అది కేవలం బాధ కలిగించడమే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తుల నమ్మకాన్ని, విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. లౌకికవాదం అనేది రెండు వైపులా ఉండాలి. మా విశ్వాసానికి రక్షణ, గౌరవం ఇవ్వడంలో రాజీ పడకూడదు" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

మన సనాతన ధర్మం అత్యంత పురాతనమైన, నిరంతరం అభివృద్ధి చెందుతున్న నాగరికత అని పేర్కొన్న పవన్, భాగస్వాములందరి ఏకాభిప్రాయంతో 'సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు'ను స్థాపించడానికి ఇదే సరైన సమయమని ఆయన అభిప్రాయపడ్డారు. అంతకుముందు, నటుడు ప్రకాశ్ రాజ్ సోషల్ మీడియాలో తిరుపతి లడ్డూ అంశంపై తనదైన శైలిలో స్పందించారు. "పాలు లేని కల్తీ నెయ్యిలో మతోన్మాదాన్ని కలపకుండా, కల్తీ రాజకీయం చేయకుండా ఇప్పటికైనా తప్పు చేసిన వాడిని శిక్షించే పని చూడండి" అంటూ ట్వీట్ చేశారు.

## భారత్‌తో ఒప్పందానికి చాలా దగ్గరలో ఉన్నాం

(మొదటి పేజి తరువాయి)

భారత్‌కు అమెరికా నూతన రాయబారిగా నియమితులైన సెర్గియో గోర్ ప్రమాణ స్వీకార కార్యక్రమం వైట్‌హౌస్‌లోని ఓవల్ ఆఫీస్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ట్రంప్, ఈ వ్యాఖ్యలు చేశారు. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్.. గోర్‌తో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీతో తనకు అద్భుతమైన సంబంధాలున్నాయని అన్నారు. అమెరికాకు ఉన్న అత్యంత ముఖ్యమైన అంతర్జాతీయ భాగస్వామ్యాల్లో భారత్‌తో ఉన్న వ్యూహాత్మక బంధం ఒకటని ఆయన అభివర్ణించారు. "ప్రపంచంలోని పురాతన నాగరికతల్లో ఒకటైన భారత్ అద్భుతమైన దేశం. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో మాకు ముఖ్యమైన ఆర్థిక, వ్యూహాత్మక భద్రతా భాగస్వామి. సెర్గియో నియామకంతో ఈ సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని నేను విశ్వసిస్తున్నాను" అని ట్రంప్ పేర్కొన్నారు. అక్టోబర్‌లో సెనేట్ ఆమోదం పొందిన 38 ఏళ్ల సెర్గియో గోర్, భారత్‌కు అత్యంత పిన్న వయస్కుడైన అమెరికా రాయబారిగా రికార్డు సృష్టించారు. ట్రంప్‌కు అత్యంత సన్నిహితుల్లో ఒకరైన ఈయన, గతంలో వైట్‌హౌస్‌లో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సందర్భంగా గోర్ మాట్లాడుతూ.. తనకు ఈ అవకాశం కల్పించినందుకు అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను మెరుగుపరచడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా మాట్లాడుతూ.. "అధ్యక్షుడు, నేను ఇద్దరం భారత్‌ను ప్రేమిస్తాం" అని వ్యాఖ్యానించారు.

# కల్తీ నెయ్యి కేసు... వైవీ సుబ్బారెడ్డికి సిట్ నోటీసులు




**తిరుమల నవంబర్11ప్రజావినికిడి,**
తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడారన్న ఆరోపణలకు సంబంధించిన కేసులో దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ఈ కేసు విచారణలో భాగంగా టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డికి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నోటీసులు జారీ చేసింది. ఈ నెల 13వ తేదీన తమ ముందు విచారణకు హాజరు కావాలని ఆ నోటీసులలో స్పష్టంగా పేర్కొంది.

వైవీ సుబ్బారెడ్డి టీటీడీ చైర్మన్‌గా పదవిలో ఉన్న సమయంలోనే శ్రీవారి ప్రసాదాల తయారీకి కల్తీ నెయ్యి సరఫరా జరిగిందనేది ప్రధాన ఆరోపణ. ఈ వ్యవహారం రాష్ట్రంలో రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్, దర్యాప్తును వేగవంతం చేసింది. కేసులో కీలక ఆధారాలు సేకరించే పనిలో భాగంగా ఇప్పుడు కీలక వ్యక్తులను విచారించడంపై దృష్టి సారించింది.

ఇప్పటికే ఈ కేసులో భాగంగా దర్యాప్తు అధికారులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. కొంతమంది అధికారులు, నెయ్యి సరఫరా చేసిన కాంట్రాక్టర్లను కూడా విచారించింది. ఇప్పుడు మాజీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించిన వైవీ సుబ్బారెడ్డిని విచారించడం ద్వారా మరిన్ని కీలక వివరాలు రాబట్టాలని సిట్ అధికారులు భావిస్తున్నారు. ఆయన ఇచ్చే వాంగ్మూలం ఈ కేసులో అత్యంత కీలకంగా మారనుంది.

## వరదబాధితులకు ప్రభుత్వం సాయం

అందిస్తూ రెవిన్యూ విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ ఉత్తర్వులు విడుదల చేశారు. జిల్లా కలెక్టర్లు పంపించిన నివేదికల ప్రకారం 15 జిల్లాల్లో 8662 ఇండ్లు దెబ్బతినగా.. వీరికి తక్షణ సాయంగా రూ.12.99 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులను నేరుగా బాధిత కుటుంబాల బ్యాంక్ ఖాతాలో జమ చేయనున్నారు. ~గా.. అక్టోబర్ 27 నుంచి 30 వరకు వరుసగా నాలుగు రోజులు రాష్ట్రంలోని 16 జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. వరంగల్, హన్మకొండ, వికారాబాద్, వనపర్తి, రంగారెడ్డి, కరీంనగర్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, యాదాద్రి భువనగిరి, సిద్ధిపేట, రాజన్న సిరిసిల్ల, ములుగు, మహబూబాబాద్, సూర్యాపేట, భద్రాద్రి కోతగూడెం, నల్గొండ జిల్లాలు భారీ వర్షాలకు తీవ్రంగా ప్రభావితమైన విషయం తెలిసిందే.

----------

# సూత్రధారులను వదిలిపెట్టం

(మొదటి పేజి తరువాయి)

దర్యాప్తు సంస్థలు ఈ కేసు మూలాల్లోకి వెళ్లి నిందితులను పట్టుకుంటాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం స్పష్టం చేశారు.

సోమవారం సాయంత్రం ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద ఉన్న ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర హ్యుందాయ్ ఐ20 కారులో శక్తిమంతమైన పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. అమోనియం నైట్రేట్, ఫ్యూయల్ ఆయిల్, డిటోనేటర్లను ఉపయోగించినట్లు ఫోరెన్సిక్ ప్రాథమిక నివేదికలో వెల్లడైంది. ఈ కేసును కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఎన్ఐఏకి అప్పగించదింది. ఈ కేసును చేతిలోకి తీసుకున్న వెంటనే ఎన్ఐఏ బృందం సంఘటనా స్థలానికి చేరుకుని విస్తృతంగా తనిఖీలు ప్రారంభించింది. చుట్టుపక్కల ప్రాంతాలను జల్లెడ పడుతూ, సాక్ష్యాధారాలను సేకరించే పనిలో నిమగ్నమైంది.

**అమిత్ షా ఉన్నతస్థాయి సమీక్ష**

ఈ ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా మంగళవారం తన నివాసంలో ఉన్నతస్థాయి భద్రతా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్, ఐబీ డైరెక్టర్ తపన్ డేకా, ఢిల్లీ పోలీస్ కమిషనర్ సతీశ్ గోల్చా, ఎన్ఐఏ డీజీ సదానంద్ వసంత్ దాతే పాల్గొన్నారు. జమ్మూకశ్మీర్ డీజీపీ నళిన్ ప్రభాత్ వర్చువల్‌గా హాజరయ్యారు. అన్ని కోణాల్లోనూ లోతైన దర్యాప్తు జరుగుతుందని అమిత్ షా తెలిపారు.

**పుల్వామాతో సంబంధాలు**

పేలుడుకు ఉపయోగించిన కారుకు జమ్మూకశ్మీర్‌లోని పుల్వామాతో సంబంధాలున్నట్లు ఢిల్లీ పోలీసులు అనుమానిస్తున్నారు. పుల్వామాకు చెందిన ఓ వ్యక్తి ఈ కారును కొనుగోలు చేసి ఉండవచ్చని భావిస్తున్నారు. అనుమానితుడు ఒక్కడే కారులో ఎర్రకోట పార్కింగ్ ప్రాంతంలోకి వచ్చి వెళ్లినట్లు సీసీటీవీ ఫుటేజీలో నమోదైంది. టోల్ ప్లాజాలతో సహా 100కు పైగా సీసీటీవీ క్లిప్పింగులను పరిశీలిస్తూ దర్యాగంజ్ వైపు కారు ప్రయాణించిన మార్గాన్ని పోలీసులు ట్రేస్ చేస్తున్నారు. కారులో ఉన్న వ్యక్తి పుల్వామాకు చెందిన డాక్టర్ ఉమర్ అయి ఉండవచ్చని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.

ఈ ఘటనపై ఢిల్లీ పోలీసులు చట్టవిరుద్ధ కార్యకలాపాల నివారణ చట్టం పేలుడు పదార్థాల చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పహార్‌గంజ్, దర్యాగంజ్ ప్రాంతాల్లోని హోటళ్లలో రాత్రంతా దాడులు నిర్వహించి నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. రాజధాని వ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించి విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు, బస్ టెర్మినళ్లలో భద్రతను కట్టుదిట్టం చేశారు.

# జూబ్లీహిల్స్‌లో పోలింగ్ 47.16 శాతం

(మొదటి పేజి తరువాయి)

యూసుఫ్‌గూడ మహబూబ్ ఫంక్షన్ హాల్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దొంగ ఓట్ల విషయంలో నిలదీసిన బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ నేతలు దాడులకు పాల్పడ్డారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి.. ఇరు పార్టీల నేతలకు సర్దిచెప్పారు. కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయితే సాయంత్రం 5 గంటల సమయం వరకు 47.16 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తంగా పోలింగ్ దాదాపు 50 శాతం వరకు చేరుకునే అవకాశం ఉంది. ఈ నెల 14వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ మందకొడిగా సాగినప్పటికీ నియోజకవర్గంలోని కొన్ని డివిజన్లలో మాత్రం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా షేక్‌పేట డివిజన్ లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఘర్షణ వాతావరణం నెలకొనడంతో, పోలీసులు రంగంలోకి దిగి లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది. అక్కడ పోలింగ్ బూత్‌లు 4, 5, 6, 7, 8 వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున గుమిగూడారు. వాళ్లు హడావిడి చేయడంతో పోలీసులు వెళ్ళిపోవాలని వార్నింగ్ ఇచ్చారు.. కానీ, గులాబీ కార్యకర్తలు వెనక్కి తగ్గకపోవడంతో పోలీసులు లాఠీలకు పని చెప్పారు. పలువురు కార్యకర్తలను బూత్ ఏరియాస్ నుంచి చెదరగొట్టడానికి లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది. ఈ ఉద్రిక్తత వెనుక నాన్-లోకల్స్ ఇష్యూ ఉంది.. ఎన్నికల నిబంధనల ప్రకారం? నాన్-లోకల్స్ నియోజకవర్గంలో తిరగకూడదు. అయినప్పటికీ, బీఆర్ఎస్ మాజీ మంత్రులు, నాయకులు బూత్‌ల వద్దకు వచ్చి హడావిడి చేస్తూ? ఓటర్లను ఇన్ఫ్లూయెన్స్ చేసే ప్రయత్నం చేస్తున్నారు అని కాంగ్రెస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై ఇరు వర్గాల మధ్య పెద్ద గొడవ జరగడంతో పోలీసులు ఇరు వర్గాలను చెల్లాచెదురు చేయాల్సి వచ్చింది. ఒకవైపు ఓటింగ్ పర్సంటేజ్ మందకొడిగా సాగుతుంటే? మరోవైపు బస్తీలలో ఓటర్లను డబ్బులతో ఇన్ఫ్లూయెన్స్ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, డబ్బులు అందకపోవడం వల్ల కూడా ఓటర్లు ఓటింగ్‌కు రావట్లేదని ఓపెన్‌గా మాట్లాడుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి నేపథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో బీఆర్ఎస్ తరపున మాగంటి సునీత, కాంగ్రెస్ తరపున నవీన్ యాదవ్, బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు.

ఇదిలావుంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియామవళిని ఉల్లంఘించిన పలువురిపై హైదరాబాద్ పోలీసులు 3 కేసులు నమోదు చేశారు. ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, రామచంద్రనాయక్, రాందాస్‌పై మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, మెతుకు ఆనంద్‌పై బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు నమోదైనట్టు పోలీసులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠినంగా వ్యవహరిస్తున్నట్లు హైదరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విధానంలో ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా జరగాలంటే ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియామవళిని గౌరవించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లు గమనిస్తే వెంటనే డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..ఆరుగురు మావోయిస్టుల మృతి

(మొదటి పేజి తరువాయి)

మంగళవారం సంయుక్త ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలోనే ఎన్‌కౌంటర్ జరిగింది. మృతుల్లో మోస్ట్ వాంటెడ్, మద్దేడు ఏరియా కమిటీ కమాండర్ పాపారావు భార్య ఊర్మిళ, నేషనల్ పార్కు ఏరియా కమిటీ ఇన్‌చార్జి బుచ్చన్న ఉన్నట్లు తెలుస్తోంది. ఊర్మిళ మద్దేడు ఏరియా కమిటీ సభ్యురాలుగా పనిచేస్తున్నట్టు సమాచారం. ఈ ఘటనలో పాపారావు తప్పించుకొన్నట్లు తెలుస్తోంది. ఈ ఎన్‌కౌంటర్‌తో దక్షిణ బస్తర్ ప్రాతంలోని నేషనల్ పార్క్ పరిధిలో ఉన్న ఎయిడెడ్ కమిటీ దాదాపుగా తుడుచుపెట్టుకుపోయిందని పోలీసులు చెబుతున్నారు. ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన మావోయిస్టుల్లో ముగ్గురు మహిళలున్నారు. పోలీసులు ఘటనా స్థలం నుంచి పలు తుపాకులు, స్టెన్‌గన్, ఇన్సాస్ పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌కౌంటర్‌లో తప్పించుకున్న మావోయిస్టుల కోసం అదనపు బలగాలను పంపించామని, కూంబింగ్ ముగిసిన తరువాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని బస్తర్ ఐజీ సుందర్ రాజ్ తెలిపారు. కొద్ది రోజుల క్రితం ఆశన్నతో కలిసి పలువురు మావోయిస్టులు లొంగిపోయారు. వీరంతా నేషనల్ పార్కు అడవుల నుంచి వచ్చారు. వారిచ్చిన సమాచారం ఆధారంగానే బలగాలు ఈ ఆపరేషన్ చేపట్టినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మరోవైపు, బీజాపూర్ జిల్లా తార్లగూడ పోలీస్టేషన్ పరిధిలోని అన్నారం అడవుల్లోనూ మంగళవారం మావోయిస్టులు, పోలీసు బలగాల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. గాయాలతో పలువురు మావోయిస్టులు బలగాలకు పట్టుబడ్డట్లు సమాచారం. మార్చి 31కల్లా మావోయిస్టు పార్టీని నిర్మూలించాలన్న లక్ష్యంతో కేంద్రం ప్రారంభించిన ఆపరేషన్ కగార్‌కు గడువు ఇంకా 5 నెలలు మాత్రమే మిగిలి ఉంది. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా జాడను పోలీసులు ఇంతవరకు కనుక్కోలేకపోయారు. ఈ నేపథ్యంలోనే తాజా గా వేల మంది బలగాలను రంగంలోకి దింపారు. పామేడు, అబూజ్‌మడ్, నేషనల్ పార్కు, కర్రెగుట్టల్లో గాలింపు ముమ్మరం చేశారు. హిడ్మా లొంగి పోవాలని, హిడ్మా ఇంటికెళ్లి ఛత్తీసగఢ్ హోంమంత్రి విజయశర్మ ఇటీవలే కోరారు. అడవుల్లో ఇంకా సాయుధ పోరాటం చేస్తున్న కేంద్ర కమిటీ సభ్యులు గణపతి, బెహరా, పశులూరి విశ్వనాథం, కాకా హనుమంతు, మల్లా రాజిరెడ్డి, అనల్‌ధా, రణదేవ్, గోసం గాలింపు ముమ్మరం చేశారు. ప్రత్యేక శాటిలైట్ చిత్రాల ద్వారా వారి జాడను కనుగొంటున్నారు.

## అశ్రునయనాల మధ్య అందెశ్రీ అంత్యక్రియలు

(మొదటి పేజి తరువాయి)

మంగళవారం ఉదయం అందెశ్రీ అంతిమయాత్ర ప్రారంభమైంది. అంతకుముందు లాలాపేటలోని అందెశ్రీ నివాసం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్‌కేసర్ వరకు అంతిమయాత్ర నిర్వహించారు. అంతమయాత్రలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, మాజీ ఎంపీలు వీ.హనుమంతరావు, సర్వే సత్యనారాయణ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క పాల్గొన్నారు. అందెశ్రీ భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అందెశ్రీ పార్థివ దేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. మంగళవారం ఉదయం ఘట్కేసర్ చేరుకున్న సీఎం.. అందెశ్రీ అంత్యక్రియలకు హాజరయ్యారు. అందెశ్రీ కుటుంబ సభ్యులను సీఎం రేవంత్ రెడ్డి ఓదార్చారు. లాలాపేట్ జయశంకర్ స్టేడియం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్కేసర్ వరకు అంతిమయాత్ర సాగింది. అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించింది. అందె శ్రీ అంత్యక్రియల్లో మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, వి. హనుమంతరావు పాల్గొన్నారు. రచయిత అందెశ్రీ మరణం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియల సందర్భంగా సీఎం అందెశ్రీ పాడెమోసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ నేతలను నేరుగా కలవనని చెప్పిన అందెశ్రీ, ఆ తరువాత మీడియా మధ్యమం ద్వారా కలిశాం.. ఆయన మరణం నాకు వ్యక్తిగతంగా ఆప్తుడిని కోల్పోయిన బాధను కలిగించింది అన్నారు. అందెశ్రీకి సముచిత న్యాయం కల్పిస్తాం.. ఆయన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. జీవితాంతం తెలంగాణ కోసం జీవించిన వ్యక్తి.. కళాకారుడిగా, రచయితగా ఆర్థికంగా ఎంత ఇబ్బంది పడ్డారో అందరికి తెలుసు అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉన్నంత వరకు అందెశ్రీ కీర్తి శాశ్వతం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయన రచించిన రచనలు 20 వేల నిప్పుల వాగు పుస్తకాలను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అందుబాటులో పెడతాం అన్నారు. అందెశ్రీ అభిమానుల నుంచి సూచనలు తీసుకుంటాం.. ఏనాడు ఆర్థిక ఇబ్బంది గురించి ఆరోగ్యం గురించి ఆలోచించని వ్యక్తి అందెశ్రీ.. అతడ్ని కోల్పోవడం బాధాకరంగా ఉంది.. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాశా, ఈ విషయంపై ప్రధాని మోడీని కలిసి విజ్ఞప్తి చేస్తాను.. అందుకు కేంద్రమంత్రులు సహకరించాలని
ముఖ్యమంత్రి రేవంత్ కోరారు. అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. అలాగే ఆయన రచించిన జయజయహే తెలంగాణ పాటను పాఠ్యాంశంగా తీసుకొస్తామని తెలిపారు. అందెశ్రీ రచనలను పుస్తక రూపంలో తీసుకొస్తామని చెప్పారు. అందెశ్రీ నిప్పుల వాగు పుస్తకం ఒక గైడ్ అన్నారు. అందెశ్రీ రచనలు అన్ని లైబ్రరీల్లో ఉండేలా చర్యలు తీసుకుంటామని.. ఆయన పేరు, స్ఫూర్తి శాశత్వంగా ఉండేలా చూస్తామన్నారు. అందెశ్రీ పాట, మాట గొప్ప స్ఫూర్తిని ఇచ్చిందని.. ఎన్నో సందర్భాల్లో ఇద్దరం కలిసి అనేక కీలక అంశాలపై చర్చించామని గుర్తు చేసుకున్నారు.

# ఓటెత్తిన బీహార్

### రెండోవిడతలో 67.14 శాతం పోలింగ్

### రాష్ట్ర చరిత్రలోనే రికార్డు స్థాయిలో ఓటింగ్

**పాట్నా:, నవంబర్11(జర్నలిస్ట్ వార్త):**
బీహార్ అసెంబ్లీ ఎన్నికల రెండో దశ పోలింగ్‌కు ఓటర్లు పోటెత్తారు. 20 జిల్లాల పరిధిలోని 122 స్థానాలకు మంగళవారం ఎన్నికలు జరగగా.. ఈ విడతలో 3.7 కోట్ల మంది ఓటర్లకు గాను.. పోలింగ్ ముగిసే సమయానికి రికార్డు స్థాయిలో 67.14శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. తొలి విడతలోనూ 65.9 శాతం భారీ పోలింగ్ నమోదైన విషయం తెలిసిందే. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల చరిత్రలోనే ఈసారి అత్యధిక శాతం పోలింగ్ నమోదైనట్టు సమాచారం. 2000లో బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 62.57 శాతం ఓటింగ్ నమోదు కాగా.. ఇప్పటివరకు ఇదే గరిష్టం కావటం విశేషం. లోక్‌సభ ఎన్నికల విషయానికొస్తే.. 1998లో అత్యధికంగా 64.6శాతం పోలింగ్ నమోదైంది. ఇక సర్వేల ఫలితాలు వస్తున్నా.. కొన్ని సందర్భాల్లో ఆ ఫలితాలు తారుమారైన విషయం తెలిసిందే. కాగా ఎన్నికల ఫలితాలు నవంబర్ 14న వెల్లడికానున్నాయి.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
బుధవారం 12 నవంబర్ 2025

## చీకటిని లెక్కచేయకుండా నిద్దరను మానుకొని అర్ధరాత్రి దగ్గరుండి నీటి పైప్ లైన్ల మరమ్మత్తులను సరి చేయిస్తున్న:మాజీ సర్పంచ్ ధరణి అంతిరెడ్డి



**ప్రజావినికిడి,(సంగా రెడ్డి):**సంగారెడ్డి జిల్లా ఇంద్రేశం మునిసిపాలిటీలో పరిధిలోని రామేశ్వరంబండ వికార్ సెక్షన్ కాలనీ బచ్చుగూడం, అయినోల్, పెద్దకంచెర్ల,చిన్నకంచెర్లగ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ముత్తంగిలో జాతీయ రహదారి వద్ద మిషన్ భగీరథ మెయిన్ లైన్ వారం క్రితం పగిలిపోయింది. దానిని మరమ్మత్తులు చేయించడంలో అధికారులు అలసత్వం ప్రదర్శించడంతో ముత్తంగి పోచారం చిట్కుల్ ఇంద్రేశం మున్సిపాలిటీలోని ఆరు గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది.ఈ ఇబ్బందిని పరిష్కరించాలని గ్రామ పెద్దలు అందరూ కలిసి గ్రామాలకు నల్ల నీరు ఇవ్వని పక్షంలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు అమలు కావడంలేదని రామేశ్వరంబండ వికార్ సెక్షన్ కాలనీలో అక్కడే ఉన్న ఇందిరమ్మ సింగల్ బెడ్ రూమ్ అపార్ట్మెంట్లలో ఉంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం కట్టించిన ఇండ్లు కావడంతో వారికి బోర్లు లేనందున ప్రభుత్వం సరఫరా చేసే నీటి సరఫరే దిక్కు అంటూ ఇండ్ల ముందు తాగునీటి కోసం డ్రమ్ములు పెట్టుకొని వేచి చూస్తున్నారు.ఇది గమనించిన అక్కడి తాజా మాజీ సర్పంచ్ ధరణి అంతిరెడ్డి స్వయంగా ఎక్కడైతే పైప్లైన్లు



లీకేజ్ అవుతున్నాయో అక్కడికి వెళ్లి సమస్యలను పరిష్కరించడంలో ముందున్నారు. ఇంద్రేశం మున్సిపాలిటీ సేవలపై ప్రజల్లో అసంతృప్తి కనిపిస్తుందని ఇలాంటి సమస్యలు ఇకముందు రాకూడదని నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని ఇంద్రేశం మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డితో మాట్లాడుతూ, సమస్యపై మిషన్ భగీరథ అధికారులకు సమాచారం ఇచ్చామని మున్సిపాలిటీలో 30 వేల జనాభాను సరిపోను నీరు సరఫరా చేయాలని కోరినట్లు తాజా మాజీ సర్పంచ్ అంతి రెడ్డి తెలిపారు.

## యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన సమస్యల పైన ఆలయ ఈవో కు వినతి పత్రం అందజేత..





**ప్రజావినికిడి,(భువనగిరి):**యాదగిరిగుట్ట బిజెపి శాఖ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట కొండపైన దేవస్థానం ఈఓని కలవడం జరిగింది.దేవస్థాన సమస్యల మీద అవినీతి మీద వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ,స్థానిక ఎమ్మెల్యే తోత్తులకు హెచ్చరిస్తున్నాం
మీ బెదిరింపులకు భయపడే వారు ఎవరూ లేరూ ఇక్కడ,మీ దోపిడీ కి తొందరలో ముగింపు పలుకుతాం..
శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి పవిత్ర యాదాద్రి ఆలయంలో ఇటీవల బయటపడుతున్న అవినీతి,అక్రమ వ్యవహారాలు భక్తుల హృదయాలను కలచివేస్తున్నాయి. దేవాలయ సంప్రదాయాలకు విరుద్ధంగా జరుగుతున్న ప్రక్రియలను అంగీకరించలేము..ఈ అవకతవకలు వెంటనే నిలిపివేయాలని,
ఆలయాన్ని రాజకీయ ప్రయోజనాల కోసంమాత్రం ఉపయోగించవద్దని ప్రభుత్వం అదేవిధంగా ఎండోమెంట్స్ శాఖకు కఠినంగా హెచ్చరిస్తున్నాము.. ఇక్కడ పరిపాలన గాలికి వదిలేసి,డిఇఓ, ఏఈవో స్థాయి అధికారులు నిబంధనలకు విరుద్ధంగా స్వామి వారిని విదేశాలకు తీసుకెళ్లి ప్రైవేటు కార్యక్రమాలను నిర్వహించడం ప్రచారం పేరుతో నెలలు నెలలుగా విదేశాలలో ఉండటాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం ఆగమ శాస్త్రానికి విరుద్ధంగా అర్చకులు అలా విదేశాలకు వెళ్లడం ఏంటి..? గతంలో దేవాలయ ఉద్యోగస్తులు మీద ఎన్నో అవినీతి ఆరోపణలు ఎన్ని వచ్చిన కూడా ప్రభుత్వం నిమ్మకి నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుంది మొన్నటికి మొన్న ఓ అధికారి లంచంతో పట్టుబడటం ఈ యొక్క దేవస్థాన అధికారుల అవినీతికి నిదర్శనం..దేవస్థాన కైకార్యాల టికెట్ లు బ్లాక్ లో అమ్మే పరిస్థితి కి దిగజారింది పర్యవేక్షణ లేకపోవడంతో విళ్ళ అవినీతికి హద్దే లేకుండా పోయింది. అని పలువురు ఆరోపిస్తున్నారు.వీటిని వెంటనే ఖండించాలని వారు కొనియాడారు.ఈ
కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు సత్యం,పట్టణ ప్రధాన కార్యదర్శి నరేష్,పట్టణ కార్యదర్శి పలుగుల సురేష్,దొమ్మాట ప్రభాకర్,ఆవుల సత్యనారాయణ,సీనియర్ నాయకులు,తాళ్ల భాస్కర్ రెడ్డి,మల్లేష్ గౌడ్,బీ. బుచ్చిబాబు,విజయ్, శ్రీశైలం,మెరుగు శ్రీకాంత్,దేవా,కర్రె శ్యామ్,సంధ ప్రవీణ్, ప్రశాంత్,శరత్ రెడ్డి బొమ్మ నరేష్,పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## బూర్గుల సుమన యాదిలో..

### ప్రగతి రూరల్ డెవలప్మెంట్ సెంటర్ లో ఘన నివాళులు..






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ప్రముఖ సంఘ సేవకురాలు బూర్గుల సుమన స్ఫూర్తి సంస్మరణ సభ ఫారుక్ నగర్ మండలంలోని బూర్గుల గ్రామంలో ప్రగతి రూరల్ డెవలప్మెంట్ సెంటర్లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుమన పూర్వ విద్యార్థి ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ డాక్టర్ అలోక్ అగర్వాల్ పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.అలాగే సుమనమ్మ కుటుంబ సభ్యులు తమ్ముడు బూర్గుల ప్రదీప్ కుమార్,అంబిక,చిన్న చెల్లెలు అరుణమ్మ,డాక్టర్ అనుపమ,బూర్గుల రామకృష్ణారావు మనుమడు లక్ష్మీకాంతం,బూర్గుల వేణుగోపాల్ రావు దంపతులు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.ప్రగతి వెల్ఫేర్ సొసైటీ టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్యాలరీలో సుమనమ్మ ప్రగతి వెల్ఫేర్ సొసైటీ తో కలిసి చేసిన కార్యక్రమాలను ఆధ్యాంతం ఉమ్మడి బూర్గుల గ్రామ ప్రజలు తిలకించారు.ఈ కార్యక్రమానికి హాజరైన వారికి సుమనమ్మకు అతి ఇష్టమైన నువ్వుల లడ్డు,రాగి లడ్డు,పల్లి పట్టి,మునగాకు చెక్కలు,మినుముల మురుకులు అలాగే ఒక సేపు పండు వచ్చిన వారందరికీ ఇవ్వడం జరిగింది. అనంతరం డాక్టర్ అలోక్ అగర్వాల్ మాట్లాడుతూ,నా గురువైన సుమన మేడం ఆశయాలను ముందుకు తీసుకెళ్తానని అభివృద్ధి నా ప్రధాన ధ్యేయమని అందరూ సుఖ సంతోషాలతో జీవించడమే మా లక్ష్యం అని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ఎంఈఓ శంకర్ రాథోడ్ విశ్రాంత హెచ్ఎం సురేష్ కుమార్,బూర్గుల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రీతి బాల ఉపాధ్యాయులు మరియు బూర్గుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అంగన్వాడి టీచర్లు సామాజిక కార్యకర్తలు మరియు ప్రగతి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సునీత వ్యాఖ్యలు సత్యదూరం

### సానుభూతి పొందే ప్రయత్నం

### తిప్పికొట్టిన మంత్రి పొన్నం



**హైదరాబాద్,నవంబర్11ప్రజావినికిడి :**జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రశాంతంగా కొనసాగింది. మధ్యాహ్నం మూడు గంటల సమయానికి 40.20 శాతం నమోదయ్యింది. తమను పోలింగ్ స్టేషన్ల దగ్గరకు రాకుండా అడ్డుకుంటున్నారంటూ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు. ఈ క్రమంలో సునీత వ్యాఖ్యలకు మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాజకీయ సానుభూతి ప్రకటనలు కురిపిస్తున్నారని అన్నారు. సునీత వ్యాఖ్యలు ఎన్నికల కోడ్ ఉల్లంగించినట్లేనని అన్నారు పొన్నం. ఓటమి భయంతోనే బీఆర్ఎస్ అభ్యర్థి తమపై విమర్శలు చేస్తున్నారని అన్నారు పొన్నం. ప్రజలు తమ ఇష్టానుసారం ఓటు వేసే హక్కు ఉందని.. పోలింగ్ టైంలో స్థానికేతర నేతలు ఉంటే కేసు పెట్టాలని అన్నారు. అయితే.. ఉదయం పోలింగ్ కాస్త నెమ్మదిగా జరిగినా.. గంట గంటకి నెమ్మదిగా ఓటింగ్ శాతం పెరుగుతోంది. మధ్యాహ్నం వచ్చే వరకు పోలింగ్ శాతం క్రమంగా పెరుగుతోంది. మధ్యాహ్నం మూడు గంటల సమయానికి వరకు 40.20 శాతం పోలింగ్ నమోదయ్యింది. చివరి రెండు గంటల్లో సాయంత్రం 4 నుంచి 6 వరకు పోలింగ్ శాతం పెరుగుతుందని అధికారుల అంచనా వేస్తున్నారు. మొత్తం 407 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరుగుతోంది. నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు ఉండగా.. 58 మంది మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. జూబ్లీహిల్స్ లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. నియోజకవర్గంలో భారీ సంఖ్యలో బలగాలను మోహరించారు.

## జాతీయ హైవే పై పోలీసుల తనిఖీలు



**ప్రజావినికిడి, (వాజేడు):నవంబర్12,**
పేరూరు పోలీస్ స్టేషన్ పరిదిలో చంద్రుపట్ల వద్ద గల 163వ, జాతీయ రహదారి వాహనాల తనిఖీలుములుగు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పేరూరు ఎస్ఐ కృష్ణ ప్రసాద్ అద్వర్యంలో చంద్రుపట్ల X రోడ్డు వద్ద ఛత్తీస్గడ్ నుండి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో సిఆర్పిఎఫ్,సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

## ఆర్కేపురం లోని రాధాకృష్ణ మెన్స్ వేర్ అండ్ కిడ్స్ వేర్ లో మంచి బ్రాండెడ్ దుస్తులు లభ్యం




**ప్రజావినికిడి,(కొత్తపేట):ప్రతినిధి, నవంబర్,11**
కొత్తపేట్ ఆర్కేపురం రోడ్ నెంబర్ 2 లో ఆంజనేయస్వామి ఆలయ ఎదురుగా ప్రొప్రైటర్ విజయ్ సింగ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన రాధాకృష్ణ మెన్స్ వేర్ అండ్ కిడ్స్ వేర్ లో మంచి బ్రాండెడ్ దుస్తులు లభిస్తున్నాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మావద్ద అన్ని రకాలైన బ్రాండెడ్ జీన్స్,కాటన్ పాంట్స్, ఫార్మల్ షర్ట్స్,పాంట్స్, టీ షర్ట్స్,ఇన్నర్ వేర్ అండర్ వేర్,ట్రాక్ పాంట్స్,షార్ట్స్,సాక్స్, బెల్ట్స్,పెర్ఫ్యూమ్స్, పర్స్,కర్చీఫ్లు మంచి క్వాలిటీతో అందుబాటు ధరల్లో లభిస్తున్నట్లు తెలిపారు.ప్రజలకు మంచి బ్రాండెడ్ దుస్తులు అందించడమే తమ లక్ష్యమని అన్నారు. ఒక్కసారి ఇక్కడికి విచ్చేసి మీకు నచ్చిన దుస్తువులను కొనుగోలు చేయాల్సిందిగా కోరారు.మరిన్ని వివరాల కొరకు 7013720517 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు.

## బాలోత్సవాలు -2025 లో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్త..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో రవీంద్ర భారతిలో శ్రీమతి ఉపద్రుష్ట అరుణ అశోక్ వ్యవస్థాపకులు,సాయి అలేఖ్య ఆధ్వర్యంలో రారండోయ్ బాలల్లారా రారండోయ్..మన భారత ప్రప్రథమ ప్రధాని చాచానెహ్రూ జన్మదిన వేడుకలు లో పాల్గొన్న కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలాచారి,టిపిసిసి ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అలాగే రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త
ఈ సందర్భగా సముద్రాల వేణుగోపాల్ చారి మాట్లాడుతూ,విద్యతో పాటు వినయంగా ఉండటం కూడా నేర్చుకోవాలిబాల్యంలో మంచి అలవాట్లు అలవడితేనే.. పెద్దయ్యాక మంచి లక్ష్యాలను సాధించగలరు అని ఆయన అన్నారు.ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ,నేటి బాలలే రేపటి నవ భారత నిర్మాతలు వారి బంగారు భవిష్యత్తు కోసం మనమంతా కలిసి పనిచేద్దాం. బాలల శ్రేయస్సే లక్ష్యంగా తెలంగాణని దేశానికి ఆదర్శంగా తీర్చి దిద్దుదాం అనిచిన్నారులందరికీ ముందస్తు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నారులకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దైవాజ్ఞ శర్మ పలువు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ ఆస్పత్రిలో దారుణం

### చనిపోయిన మహిళ బంగారం మాయం

**నిజామాబాద్,నవంబర్11ప్రజావినికిడి**




నిజామాబాద్ ప్రగతి ఆసుపత్రిలో దారుణం జరిగింది. మహిళ డెడ్ బాడీపై బంగారం మాయం చేసిన ఘటన కలకలం రేపింది. బంగారం కనిపించకుండా పోవడంతో చనిపోయిన ఆ వృద్ధురాలి కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రిలో ఆందోళనకు దిగారు. గంగవ్వ అనే పెద్దావిడ గుండె నొప్పి రావడంతో సోమవారం సాయంత్రం నిజామాబాద్ ప్రగతి ఆసుపత్రిలో ఆమెను చేర్పించారు.మంగళవారం ఉదయం 8 గంటలకు చికిత్స పొందుతూ ఆమె చనిపోయింది. ఆసుపత్రి సిబ్బంది బంగారం అపహరించారని పోలీసులకు బంధువులు ఫిర్యాదు చేశారు. ఆసుపత్రిలో సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో ఎవరు ఆ బంగారం దొంగిలించారనే విషయం తెలియలేదు. వృద్ధురాలి ఒంటిపై ఉన్న 18 గ్రాముల బంగారం కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో లొల్లిలొల్లి చేశారు. పోలీసులు ఆసుపత్రికి వచ్చి గంగవ్వ కుటుంబ సభ్యులకు నచ్చజెప్పి అక్కడ నుంచి పంపించే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ బంగారం మాయం చేసిందెవరో తేలేదాకా గంగవ్వ డెడ్ బాడీని అక్కడ నుంచి తీసుకెళ్లేది లేదని ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు తెగేసి చెప్పారు. ఈ ఘటన నిజామాబాద్ టౌన్లో హాట్ టాపిక్ అయింది.

# పత్తాలేని తూనికలు కొలతల శాఖ అధికారులు..

**వ్యాపారుల మోసం,అవినీతి పాలన,తూనికల కొలతల శాఖ ఎక్కడ.?..**

**తూకంలో మోసాలు అయిన అడ్రస్ ఉండని అధికారులు..**

**కాలం చెల్లిన వస్తువుల అమ్మకాలు అయిన పట్టుకోరు..**

**ఎంఆర్ పి కంటే అధిక ధరలకు అమ్మకాలు అయిన పట్టింపు ఏది.?**




**ఫిర్యాదులొస్తేనే మేల్కొనే అధికారులు..**

**ప్రజావినికిడి,(బ్యూరో):హైదరాబాద్,**
ప్రజల రోజువారీ జీవితంలో ముఖ్య పాత్ర పోషించే తూనికలు,కొలతల శాఖ (లీగల్ మెట్రాలజీ శాఖ) ఇప్పుడు అవినీతి మయమైపోయిందని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అసలు అధికారులు డ్యూటీ చేస్తున్నారా.? చేస్తే ఎక్కడ దాడులు చేస్తున్నారు.ప్రజలను మోసం చేస్తున్న వాళ్లను పట్టుకొని కేసులు బుక్ చేస్తున్నారో వాళ్లకే తెలియాలి.ఈ శాఖపై అనేక అవినీతి ఆరోపణలు ఉన్న పట్టించుకునే నాధుడే లేకుండా పోయారు పాలకులు కూడా అంతే ఈ శాఖపై దృష్టి పెట్టారు ఈ శాఖలో పనిచేసే అధికారులకు ప్రతినెల కూర్చున్న కాడనే మామూలు వస్తాయన్న ఆరోపణలు ఉన్నాయి.

### తూనికలు.. కొలతలు శాఖ విధులు..

ప్రజలకు సరైన కొలతలు, సరైన ధరలకు సరైన ఉత్పత్తులు అందించడమే. కానీ ప్రస్తుత పరిస్థితులు చూస్తే,ఈ శాఖ అధికారులు తనిఖీలు చేయడానికే కాకుండా, కళ్లుమూసుకొని రిలాక్స్ మోడ్‌లో ఉన్నట్టు కనిపిస్తోంది. ఒక్క అధికారి కూడా డ్యూటీ చేస్తున్నాడు లేదో ప్రభుత్వానికే తెలియాలి.ఈ అధికారుల ఫోన్ నెంబర్లు కూడా ఎక్కడ కనిపించవు కేవలం మెయిల్ ఆధారంగా ఫిర్యాదులు వస్తేనే చర్యలు తీసుకుంటారా లేకుంటే విశ్రాంతి తీసుకుంటారా అన్నట్లుగా మారింది పరిస్థితి.

### ఫిర్యాదులు వస్తేనే చర్యలు.? లేకుంటే 'రిలాక్స్' డ్యూటీ..

ఈ శాఖ ప్రధాన బాధ్యత:నియమిత తనిఖీలు చేయడం, మోసపూరిత పరికరాలను సీజ్ చేయడం, జరిమానాలు విధించడం.కేసులో నమోదు చేయడం కానీ నేటి పరిస్థితి మాత్రం విరుద్ధంగా ఉంది.సాధారణంగా ఏదైనా పెద్ద ఫిర్యాదు మీడియా ద్వారా బయటపడితేనే అధికారులు కదలి వస్తారు.లేదంటే "సర్వం సవ్యమే" అన్నట్టు నిద్రపోతారు.
ప్రజలు, వినియోగదారులు ఫిర్యాదులు చేయకపోతే అధికారుల దృష్టి దుకాణాల వైపు వెళ్ళడం లేదు. నెల నెల మామూళ్లు తీసుకొని డ్యూటీ సరిగ్గా చేయరన్న ఆరోపణలు ఉన్నాయి.

### దుకాణాల నుండి పెట్రోల్ బంకుల వరకు అవకతవకల రాజ్యం..

చాలా రిటైల్ షాపులు, బేకరీలు,సూపర్ మార్కెట్లు, పెట్రోల్ బంకులు..ఎక్కడ చూసినా తూనికల్లో తేడా,కొలతల్లో మోసం,కాలం చెల్లిన వస్తువుల అమ్మకాలు సాధారణం అయిపోయింది. లీగల్ మెట్రాలజీ స్టాంప్ గడువు ముగిసిన తూకాలు, మోసపూరిత డిజిటల్ తూనిక పరికరాలు బహిరంగంగానే వాడుతున్నారు. పెట్రోల్ బంకుల్లో లీటరు తక్కువగా ఇంధనం ఇవ్వడం, వినియోగదారుల దగ్గర చిన్న మొత్తాలుగా దోపిడీ చేయడం అనేది పాత సూత్రమే అయిపోయింది.ఇలా మోసాలు జరుగుతున్న అధికారులు మాత్రం దాడులు చేయకుండా నిమ్మకు నీరతనట్లు వ్యవహరిస్తున్నారు.

### అవినీతి జాలంలో తూనికల కొలతల శాఖ.?

స్థానిక వ్యాపారులు చెప్పే మాటల ప్రకారం, తనిఖీలు పేరుతో వస్తున్న అధికారులు "పెట్టె" పద్ధతిలో వసూళ్లు చేస్తూ, లంచం తీసుకొని సర్టిఫికెట్‌లు ఇస్తున్నారట.? చాలా సార్లు గడువు ముగిసిన పరికరాలపైనా సీల్ కొట్టి "క్రమబద్ధం" చేసినట్లు చూపిస్తారట.?
ఇలా లంచం ఆధారంగా కదిలే వ్యవస్థతో ప్రజల నమ్మకం పూర్తిగా కూలిపోయింది. తూనికల కొలతల శాఖ అసలు ఉందన్న సంగతి ప్రజలు మర్చిపోతున్నారు. ఎందుకంటే అధికారులు డ్యూటీ చేయడం మానేశారు. అవినీతి అక్రమాలు చేసే వాళ్ళతో నిత్యం మోసపోతానే ఉన్నారు.

### చట్టం ఉన్నా అమలు లేని స్థితి..

తూనికలు కొలతల చట్టం 2009 ప్రకారం..
గడువు ముగిసిన పరికరాలను వాడితే,
మోసపూరిత తూనికలు ఉంచితే,
తప్పుడు కొలతలతో వినియోగదారులను మోసగిస్తే,ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మితే జైలు శిక్ష,భారీ జరిమానాలు విధించే అధికారం ఈ శాఖకుంది.కానీ ఈ చట్టం ఫైళ్లలో మాత్రమే మిగిలిపోయింది.తనిఖీలు జరగకపోవడంతో వినియోగదారుల రక్షణ లేకుండా పోతోంది.

### అధికారులారా నిద్రను వీడి పనిచేయండి..

పజలు ఇప్పుడు ఈ శాఖపై గళమెత్తుతున్నారు, అధికారులు సక్రమంగా డ్యూటీ చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు.
మా పైసల్ చెల్లించే ప్రతి రూపాయికి సరైన కొలత కావాలి.తూనికలు కొలతల శాఖ ఫిర్యాదుల కోసం కాకుండా,స్వయంగా పర్యవేక్షణకు రావాలి అని కోరుతున్నారు.తూనికలు,కొలతల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలకు దిగి, తనిఖీలు చేస్తేనే అవినీతి తగ్గుతుంది. లేనిపక్షంలో 'నిద్రపోతున్న శాఖ' అనే ముద్ర తొలగే అవకాశం లేదు.
ప్రజల హక్కుల కోసం ఉన్న శాఖ, ప్రజలే మోసపోవడాన్ని ఎందుకు చూస్తోందని యావత్ ప్రజలు తూనికల కొలతల శాఖా అధికారులను ప్రశ్నిస్తున్నారు.

---

## టిఆర్ఎస్ఎంఏ -షాద్‌నగర్ కమిటీ ఏర్పాటు

### -అధ్యక్షుడిగా కె. వంశీకృష్ణ



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (టి ఆర్ ఎస్ ఎం ఎ) షాద్‌నగర్ నూతన కమిటీ ఏర్పాటు షాద్ నగర్ పట్టణానికి చందిన 46 ప్రైవేట్ స్కూల్స్ గాను నిన్న సాయత్రం జరిగిన సమావేశం లో మానేజ్మెంట్ అండ్ ప్రిన్సిపాల్ సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.
శ్రీ ఎన్.కె రాజేంద్ర ప్రసాద్ అలాగే శ్రీ డి.వి.ఎన్ స్వామి (రాష్ట్ర సలహాదారు, తెలంగాణ రాష్ట్రం) సమక్షంలో,కోత్త టిఆర్ఎస్ఎంఎ షాద్‌నగర్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది.
**కొత్తగా ఎన్నికైన షాద్‌నగర్ కమిటీ:**అధ్యక్షుడు: కె. వంశీ కృష్ణ – కాకతీయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్
ఉపాధ్యక్షుడు: రిజ్వాన్ – ఆక్స్‌ఫర్డ్ హై స్కూల్జనరల్ సెక్రటరీ: పి. ఆనంద్ – శ్రీ చైతన్య స్కూల్
ట్రెజరర్:స్వాతి రెడ్డి,శ్రీ కాకతీయ హై స్కూల్ జాయింట్ సెక్రటరీ: భీమ్ శంకర్ విశ్వశాంతి హై స్కూల్
**ఎగ్జిక్యూటివ్ సభ్యులు:**1. ప్రణీత్,నవజ్యోతి హై స్కూల్
2. రాజన్-ఓంకార్ హై స్కూల్3. రవి ప్రకాష్ వివేకానంద గర్ల్స్ హై స్కూల్. తదితరులు ఎన్నికయ్యారు.

## యువత వ్యాపార రంగంలో ముందంజలో ఉండాలి

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్ నగర్ లో దర్బార్ బార్ అండ్ రెస్టారెంట్ ఘనంగా ప్రారంభం**

**దర్బార్ బార్ రెస్టారెంట్ యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన:ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్ ):**పట్టణంలోని సాయి బాలాజీ టౌన్షిప్ దగ్గర మహబూబ్‌నగర్ రోడ్ లో నూతనంగా నిర్మించిన దర్బార్ బార్ అండ్ రెస్టారెంట్ ను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి,వ్యాపార రంగంలో అడుగుపెట్టి విజయాలను సాధించాలి. ఇలాంటి సరికొత్త వ్యాపార ఆవిష్కరణలు స్థానిక అభివృద్ధికి దోహదం చేస్తాయి అని పేర్కొన్నారు.అలాగే ఆయన,వ్యాపారంలో క్రమశిక్షణ,నాణ్యత, కస్టమర్ నమ్మకం ఉంటే ఎవరైనా విజయవంతం కావచ్చు అని యువతకు స్ఫూర్తిదాయకంగా సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో షాద నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,డైరెక్టర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కరుణాకర్,పలువురు ప్రజాప్రతినిధులు,వ్యాపారవేత్తలు,యువ నాయకులు,స్థానికులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలి..!

**పంట ఉత్పత్తుల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి..**

**షాద్ నగర్ లో వరి ధాన్యం,పత్తి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి..**






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
కొనుగోలు కేంద్రాల ద్వారా పంట ఉత్పత్తుల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు.షాద్ నగర్ లో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం,పత్తి కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి మంగళవారం సందర్శించారు.రైతుల నుండి సేకరించిన నిల్వల నాణ్యతను పరిశీలించారు.ఇప్పటివరకు ఎంత పరిమాణంలో వరి,పత్తి కొనుగోలు చేశారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి కేంద్రంలో సరిపడా గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలని,రవాణా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా చుడాలని సూచించారు.రైస్ మిల్లులకు ఎన్ని
లోడ్ ల లారీలు వెళ్ళాయి,ట్రక్ షీట్లు వెంటవెంటనే తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేస్తున్నారా అని ఆరా తీశారు.ధాన్యం సేకరణ,మిల్లులకు తరలింపు వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించారు.ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అన్నారు.పూర్తి స్థాయిలో ధాన్యం సేకరణ జరిగిన మీదట కొనుగోలు కేంద్రాలను మూసివేసే ముందు ట్రక్ షీట్ లు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని,
ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు.17 శాతానికి లోబడి తేమ ఉన్న ధాన్యాన్ని రైతులు కేంద్రాలకు తెచ్చిన వెంటనే తూకం జరిపించాలని,ఎట్టి పరిస్థితుల్లోనూ అనవసర కాలయాపన కాకుండా,రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని అన్నారు.ఫార్మా సిటీ భూముల్లో పండించిన పంటలు ఈ సంవత్సరం మాత్రమే కొనుగోలు చేయడం జరుగుతుంది అని అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి అన్నారు. రాఘవేంద్ర కాటన్ మిల్లును తనిఖీ చేశారు.అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి షాద్ నగర్ తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు.అదనపు కలెక్టర్ వెంట సివిల్ సప్లయ్ అధికారి వనజాత,డిఎంఓ హరీష్,మార్కెటింగ్ శాఖ అధికారి రియాజోద్దీన్, వ్యవసాయ శాఖ అధికారి ఉష,మార్క్ ఫెడ్ డీ.ఎం కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు.

## ఆదివాసి యువత గ్రామస్థాయిలోనే ఆగిపోకుండా ప్రపంచాన్ని చుట్టి రావాలి..

**ఆదివాసి యువత సమ్మేళనంలో మధుయాష్కీ గౌడ్..**






**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
ఆదివాసి గ్రామాల నుంచి వచ్చిన యువత తాము ఎంచుకున్న లక్ష్యం వైపు పట్టుదలతో కృషిచేసి..ఉన్నత స్థానాలకు ఎదగాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు.
మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ సౌజన్యంతో మేరా యువభారత్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు జరగనున్న 17వ ట్రైబల్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం ను (ఆదివాసి యువత సమ్మేళనం) కార్యక్రమం రాజేంద్రనగర్ లోని టిజిసిఎబి-సిటిఐ లో ప్రారంభమైంది. చత్తీస్గడ్,ఒడిస్సా, జార?ండ్,మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఆదివాసి యువత హాజరయ్యారు.
ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా హాజరై సమ్మేళనాన్ని ప్రారంభించిన మధుయాష్కిగౌడ్ మాట్లాడుతూ, యువత ఐఎఎస్, ఐపీఎస్,డాక్టర్లు, లాయర్లు కావాలన్నా లక్ష్యాలే కాకుండా రాజకీయాల్లోనూ రావాలని సూచించారు.ఆదివాసి యువతకు రాజ్యాంగం రిజర్వేషన్ కల్పించిందని, మహిళలకు 33% రిజర్వేషన్ కూడా అమలు కానున్నాయని..గ్రామ సర్పంచ్ నుంచి ఎంపీ వరకు పోటీ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఇప్పటికీ చాలా ఆదివాసి గ్రామాలలో ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, బస్సు, రోడ్డు సదుపాయాలు లేకపోవడం బాధాకరమన్నారు.దేశ నిర్మాణంలో ఆదివాసీల పాత్ర ఎంతో ఉందని,వారి శ్రమకు సరిపడా సంపద దక్కటం లేదన్నారు. సామాజిక ఆర్థిక, అసమానత నక్సలిజం వైపు ఆ ప్రాంతాల యువత వెళ్తున్నారన్నారు. అందుకే చత్తీస్గడ్ ఒడిస్సా జార?ండ్ రాష్ట్రాలలో ఆదివాసీలకు సంపద లో వాటా దక్కాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఆదివాసి యువత గ్రామస్థాయిలోనే ఆగిపోకుండా... ప్రపంచాన్ని చుట్టి రావాలని,తమ ఎదుగుదలతో పాటు.. తాము పుట్టి పెరిగిన ప్రాంతాలని అన్ని రంగాలలో అభివృద్ధి వైపు నడిపించాలని సూచించారు.
హైదరాబాద్ నగరంలో నడుస్తున్న ట్రైబల్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాంలో తమ అభిప్రాయాలను పంచుకోవాలని,కొత్త ఆవిష్కరణలతో తమ జీవితాలకు కొత్త బాటలు వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అజయ్ మిశ్రా,మేరా యువ భరత్ స్టేట్ డైరెక్టర్ అన్షుమాన్ ప్రసాద్,రిటైర్డ్ డైరెక్టర్ పి.వైద్యనాథ్ రావు, హైదరాబాద్ డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ కుష్బూ గుప్తా, ఎన్ఎస్ఎస్ యూత్ ఆఫీసర్ సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# 42% బిసి రిజర్వేషన్లు సాధించేవరకు విశ్రమించేదిలేదు





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):నవంబర్ 11,**
42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించుకునేంతవరకు పోరాటం ఆగదని బీసీ చేసిన నాయకులు తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గం బీసీ జేఏసీ ఆత్మీయ సదస్సు కార్యక్రమం వనస్థలిపురంలోని కర్నాటి గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ జేఏసీ నాయకులు పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బీసీలందరూ సంఘటితంగా ఉండి రాజ్యాధికార దిశ వైపు అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు పాల్గొని భవిష్యత్ కార్యాచరణపై దిశా నిర్దేశం చేశారు. విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో బీసీలు రిజర్వేషన్లు పొందే అంతవరకు పోరాటం ఉధృతం చేస్తామన్నారు. గత 70 సంవత్సరాల నుండి బీసీలు అణిచివేతకు గురవుతున్నారని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి 42% బీసీ రిజర్వేషన్లు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు బీసీలు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. తెలంగాణ ఉద్యమ తరహాలోనే బీసీ ఉద్యమం జరగాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ముఖ్య బీసీ సంఘం నాయకులు బొమ్మ రఘురాం నేత,దుస్సా యాదగిరి నేత,గుజ్జ సత్యం,చామకూర రాజు,కోట్ల వాసుదేవ్ ,బొంగు వెంకటేష్ గౌడ్,కెవిఎన్ గౌడ్,వేములయ్య గౌడ్ ఎర్రమాది వెంకన్న,మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ క్యాంటీన్ ప్రారంభించిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి రెడ్డి..




**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**మంగళ వారం రోజు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని కాలనీ స్వామి వివేకనంద పార్కు వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన ఇందిరమ్మ క్యాంటీన్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,ఈ ఇందిరమ్మ క్యాంటీన్ లలో లబ్ధిదారులకు సబ్సిడీతో ఉదయం 7:00 గంటల నుంచి 9:30 గంటల వరకు రూ.5కే అల్పాహారం, మధ్యాహ్నం 12:00 గంటల నుంచి 2:30 గంటల వరకు రూ.5 కే భోజనం అందించబడుతుందని. జీహెచ్ఎంసీ ఒక్కో అల్పాహారం పై రూ.14, భోజనంపై రూ.24.83 ఖర్చు చేస్తుందని. వీటి నిర్వాహణ బాధ్యతను హరే కృష్ణ హరే రామ ఫౌండేషన్ వారు చూస్తారని. ఇందిరమ్మ క్యాంటీన్ ల ద్వారా ఉదయం అందించే అల్పాహారం, మధ్యాహ్న భోజనంతో డివిజన్లోని పేదలు, అడ్డా కూలీలు,ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారులు, అల్పదాయ వర్గాల వారు మరియు నిరుద్యోగులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి శానిటేషన్ విభాగం డిఈ నీలిమ, ఎస్ ఎస్4ఫ్4 అజీమ్ ఉద్దీన్ మరియు పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి,పవన్ రెడ్డి, నాయకులు సుధీర్ కుమార్,బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ మై రాజ్ తదితరులు ఉన్నారు.

# కరాటే మాస్టర్ శివక్రిష్ణ గౌడ్ శిక్షణతో గోల్డ్ సిల్వర్ బ్రోన్జ్ మెడల్స్ సాధించిన షాపూర్ బ్రిలియంట్ ఆడోనై హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
నల్గొండ డిస్టిక్ దేవరకొండ లోని శ్రీ సాయి రమ్య ఫంక్షన్ హాలులో ఆయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల తొమ్మిదవ తేదీన టీ చైతన్య మాస్టర్ ఫస్ట్ నేషనల్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ కరాటే టోర్నమెంట్ నిర్వహించరు. ఇందులో బ్రిలియంట్ ఆడోనై హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు తమ సత్తా ప్రతిభ ప్రదర్శనతో అందరిని దృష్టిని ఆకర్షించారు ఎదుటి వారితో పోటీపడి ఒక్కొక్కరిగా తమ ప్రావిణ్యాన్ని చూపించారు. ప్రేక్షకుల చప్పట్ల మధ్య విజేతలుగా నిలిచారు. తమ విద్యార్థిని విద్యార్థులు కఠోర సాధన అంకిత భావం కరాటే క్రీడపై మమకారం తల్లిదండ్రులు అదేవిధంగా స్కూల్ యాజమాన్యం ప్రోత్సాహం వల్లనే ఈ విజయానికి కారణం అని కరాటే మాస్టర్ శివక్రిష్ణ గౌడ్ తెలిపారు. గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు పెద్దషాపూర్ బ్రిలియంట్ ఆడోనై హై స్కూల్ డైరెక్టర్ సాలోమోన్ రాజ్ మరియు ఎస్.నెన్సీ చేతులమీదుగా సర్టిఫికెట్స్ అలాగే మెడల్స్ బహుకరించినారు గెలిచిన విద్యార్థిని విద్యార్థులను కరాటే మాస్టర్ శివక్రిష్ణ గౌడ్ ని బ్రిలియంట్ ఆడోనై హైస్కూల్ యాజమాన్యం మరియు స్కూల్ స్టాఫ్ అభినందించారు

**గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు**
గోపిధర్, మణికంఠ,అలేఖ్య వార్షిక,దీక్షిత,గాయత్రి చరణ్య,తేజస్వి, శ్రీనిజ,శ్రీవల్య,శ్రీమన్ తేజ,హవిలా ప్రేమ్ కుమార్

**సిల్వర్ మెడల్స్ వేసిన విద్యార్థులు**
రిత్విక్,అనీష్ గౌడ్,హరీష్,రోషన్ రెడ్డి,

**బ్రౌన్స్ మెడల్ సాధించిన విద్యార్థులు**
సాకేత్,ధనుష్,కరణ్ సాయి లను అభినందించారు.

# ఛలో కామారెడ్డి.. బీసీఆక్రోశ సభ

**ప్రజా వినికిడి,(హైదరాబాద్):**
42% BCరిజర్వేషన్స్ సాధన సమితి" ఆధ్వర్యంలో నవంబర్ 15న మధ్యాహ్నం 12 గంటలకు కామారెడ్డిలోని సత్య ఫంక్షన్ హాల్ (కన్వెన్షన్ సెంటర్)లో "బీసీ ఆక్రోశ సభ"
జస్టిస్ ఈశ్వరయ్య, టి.చిరంజీవులు, విశాధరన్ మహారాజ్, బాలగోని బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో పెట్టకుండా అడ్డుకుంటున్న బిజెపి,బీసీల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్న బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీల అమలు వైఫల్య మోసాల పై ఈ సభలో బీసీ వర్గాలు ఆక్రోశం వ్యక్తం చేయనున్నారు. కావున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ బంధువులు కే ఎల్ బి సభ్యులు ఈ సభలో పాల్గొని విజయవంతం చేయడం ద్వారా మూడు రాజకీయ పార్టీలపై ఒత్తిడి తెచ్చి 42 శాతం రిజర్వేషన్లు, కామారెడ్డి కాంగ్రెస్ హామీలను సాధించుకుందామని కొండా లక్ష్మణ్ బాపూజీ గ్లోబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాపోలు జ్ఞానేశ్వర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



# అక్రమ బిల్డింగ్ కు ముహూర్తం ఫిక్స్..?

**మంగళవారం కార్తీక మాసం..**
**టౌన్ ప్లానింగ్ అధికారులకు మంచి ముహూర్తం అంట..!**
**ఇక కాసుల పంటే..!**
**అందుకే అక్రమ భవంతిని సీజ్ చేయడానికి ముహూర్తం పెట్టుకున్నారు..!**
**నిబంధనలు తుంగలో తొక్కిన భవనాన్ని కూల్చడంట..?**
**కేవలం ఆ భవనాన్ని సీజ్ చేసి..మళ్లీ అక్రమ దాడికి అప్పగిస్తారంట..!**
**జీహెచ్ఎంసీ సరూర్ నగర్ సర్కిల్ - 5 ఏసీపీ (అసిస్టెంట్ సిటీ ప్లానర్) వివరణ..**
**ఇటీవల హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అనుకూలంగా మార్చుకుంటున్న మహా మేధావులు టౌన్ ప్లానింగ్ అధికారులు..**



**ప్రజావినికిడి(కొత్తపేట):**
తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఇటీవల అక్రమ నిర్మాణాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులను జీహెచ్ఎంసీటౌన్ ప్లానింగ్ అధికారులు అనుకూలంగా మలుచుకున్నారు. దేవుడైన మీ ఆలోచనను పసిగట్టలేదు. నిర్మాణం పూర్తయ్యే వరకు కళ్ళు మూసుకుంటారా..? వాటిని సీజే అండి.. అంటూ హైకోర్టు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వాళ్లకు కాసుల పంట పండిస్తున్నాయి. ఇదే అదును గా గతంలో అక్రమ నిర్మాణాలను కూల్చివేసే టౌన్ ప్లానింగ్ అధికారులు ఇప్పుడు కొత్త పని చేయించుకున్నారు. హైకోర్టు వ్యాఖ్యలని తమకు అనుకూలంగా మార్చుకుంటూ అక్రమ భవనానికి సీజింగ్ ల పేరుతో ఓ బోర్డు తగిలించి 2,3 నెలల తర్వాత అంతా..షరా మామూలే అన్నట్లు వ్యవహరిస్తున్నారు.

ఇందులో ఎవరిని తప్పు పట్టాలి..

అక్రమ నిర్మాణ లపై భవిష్యత్తు తరాలు క్షమించవని హైకోర్టు వ్యాఖ్యలు చేసిన అధికారులు ఎందుకు మారడం లేదు. అంటే అవినీతి ఎంత పేరుకు పోయింది. కింది స్థాయి చైన్ మెన్ నుంచి పై స్థాయి ఉన్నతాధికారులు.. అంటే టౌన్ ప్లానింగ్ జిహెచ్ఎంసి కమిషనర్ ఆఫ్ ప్లానింగ్ వరకు పాకిపోయినట్టు పలువురు అభియోగాలు చేస్తున్నారు.

కళ్ళ ముందు అక్రమ నిర్మాణం.. వీళ్లు మనుషులా.. కళ్ళు లేని కాబోదులా..!
చట్టాలు అక్రమ నిర్మాణదారులకు చుట్టాలు.. అయిపోయాయి.. అధికారులకు కాసుల పంట పండిస్తున్నాయి..విచ్చలవిడి అక్రమ నిర్మాణదారులతో భవిష్యత్తు తరాలు చాలా ఇబ్బందులు పడతాయి. వీళు ్ళ చేసే తప్పిదం ముందు తరాలకు పెనుముప్పు వాటిల్లుతుంది. ఓ పక్క ప్రజాధనానికి గండిపడుతూనే.. వ్యవస్థపై పెను ప్రభావం సృష్టిస్తుంది. వీళ్ళ తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలపై హైకోర్టు మొటికాయలు వేసిన.. వాటిని కూడా అనుకూలంగా మార్చుకొని..అక్రమ నిర్మాణదారులకు వంత పాడుతున్నారంటే వ్యవస్థ ఏ రేంజ్ లో కలుషితమైందో అర్థం చేసుకోండి.

# నాగోల్ డివిజన్ పరిధిలో చెరువుల సంరక్షణ.. శుభ్రత కోసం ప్రత్యేక డ్రైవ్ ప్రారంభం..




**ప్రజావినికిడి,(నాగోల్):**మంగళ వారంరోజు నాగోల్ డివిజన్ పరిధిలోని నాగోలు చెరువు అదేవిధంగా ఫతులగూడ చెరువులలో చెరువుల శుభ్రత,సంరక్షణ కార్యక్రమాల భాగంగా స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెరువుల్లో పేరుకున్న గుర్రపు డెక్క,పిచ్చి మొక్కలు తొలగించడం, చెరువుల చుట్టూ ఉన్న తుమ్మ మొక్కలు తొలగించడం,అలాగే దోమల నివారణ చర్యలు చేపట్టడం కోసం ఈ పనులకు మొత్తం రూ.3.6 లక్షల వ్యయం కేటాయించబడింది. ఈ ప్రత్యేక డ్రైవ్‌ను నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"చెరువుల పరిశుభ్రత, దోమల నివారణ చర్యలు,చెరువు అందాలను కాపాడటం మనందరి బాధ్యత. చెరువులు పరిశుభ్రంగా ఉంటే పరిసరాలు కూడా ఆరోగ్యవంతంగా ఉంటాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి మాధవ రెడ్డి,ఎఈ రవీందర్ రెడ్డి, సూపర్వైజర్ జనార్ధన్, జిహెచ్ఎంసి అధికారులు, సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన జిల్లా స్థాయి గేమ్స్,స్పోర్ట్స్ మీట్..

### క్రీడాకారుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఏ విధమైన సహాయానికైనా సిద్ధంగా ఉన్నా:సదర్ శ్రీనివాస్ హామీ..!

### ఏసీపీ లక్ష్మి నారాయణ,ఏంఈవో లతో కలసి ప్రారంభించిన: ప్రిన్సిపాల్ ప్రీతి..!

### హాజరైన వివిధ కళాశాలల,పాఠశాలల ప్రిన్సిపల్స్,పీడీ లు..!







**ప్రజావినికిడి,(షాద్ నగర్):**మహాత్మా జ్యోతిభా పూలే సోషల్ వెల్ఫేర్ సౌజన్యంతో చటాన్ పల్లి వద్ద ఉన్న బాలుర హాస్టల్ లో డిస్ట్రిక్ట్ లేవల్ స్పోర్ట్స్ గేమ్స్ అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి.ప్రిన్సిపాల్ ప్రీతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా షాద్ నగర్ ఏసీపీ లక్ష్మి నారాయణ,పట్టణ సీఐ విజయ్ కుమార్,మండల విద్యా వనరుల అభివృద్ధి శాఖ అధికారి చంద్రశేఖర్,బీసీ సేన జిల్లా అధ్యక్షులు గడ్డం(సదర్)శ్రీనివాస్ యాదవ్,హాజరయ్యి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులతో కవాతు నిర్వహించారు.

అనంతరం ఎంఈవో తో కలిసి ప్రిన్సిపాల్ టాస్ వేసి పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా అతిధులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ,ఆటలలో గెలుపోటములు సహజమని విజేతలైన క్రీడాకారులు మరింత ముందుకు వెళ్లాలని,ఓడిన వారు మరోసారి గెలుపొందేందుకు మరింత కృషి చేయాలని సూచించారు.పోటీల్లో విజేతలుగా నిలిచి అటు పాఠశాలకు ఇటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.అదే విధంగా ప్రతి క్రీడాకారుడు క్రీడల ద్వారానే బంగారు భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలన్నారు. క్రీడాకారుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఏ విధమైన సహాయానికైనా తాను సిద్ధంగా ఉన్నానని తనను సంప్రదించాలని ప్రసంగించి క్రీడాకారులను ఉద్దేశపరిచారు ప్రముఖ వ్యాపార వెత్త,బీసీ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ యాదవ్ విద్యార్థులందరిని ఒక్కతాటిపై తీసుకురావడం గొప్ప విషయం అంటూ సదర్ శ్రీనివాస్ యాదవ్ ప్రిన్సిపాల్ ను కొనియాడారు.ఈ పోటీలలో జిల్లా వ్యాప్తంగా 12 కళాశాలలు,15 స్కూల్లకు చెందిన విద్యార్థులు మొత్తంగా 650మంది క్రీడాకారులు పాల్గొంటున్నట్లు ప్రిన్సిపాల్ ప్రీతి మీడియాకు తెలిపారు.మూడు రోజుల పాటు నిర్వహించబడే పోటీలలో భాగంగా మంగళవారం అండర్ 14,17 సంవత్సరాలలోపు బాలురకు వాలీబాల్,కబడ్డీ, ఖోఖో,అథ్లెటిక్స్,షాట్ ఫుట్ త్రో పోటీలు నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో షాబాద్,మహేశ్వరం, ఎల్బీనగర్,వికారాబాద్ మహేశ్వరం జిల్లాలోని వివిధ బాలల కళాశాల పాఠశాలకు సంబంధించిన ప్రిన్సిపాల్లు పీటీలు,పీడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.








## 14 వరకు నేరుగా హాజరు కావాల్సిందే

### జగన్‌కు సిబిఐ కోర్టు ఆదేశం



హైదరాబాద్, **నవంబర్11ప్రజావినికిడి,** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వ్యక్తిగత హాజరు మినహాయింపు ఇవ్వాలన్న పిటిషన్‌పై హైదరాబాద్‌లోని సీబీఐ కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. జగన్ అభ్యర్థనపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ సీబీఐ కౌంటర్ దాఖలు చేసింది. దీంతో వ్యక్తి గత హాజరు మినహాయింపు ఇవ్వాలన్న మోమోను జగన్ తరఫు న్యాయవాది వెనిక్కి తీసుకున్నారు. కొంత సమయం ఇస్తే వ్యక్తిగతంగా విచారణకు హాజరవుతారని చెప్పారు. ఇందుకోసం వారం రోజులు సమయం ఇవ్వాలని జగన్ తరఫు న్యాయవాది కోరగా.. ఈనెల 21 వరకు న్యాయస్థానం సమయం ఇచ్చింది. యూరప్ పర్యటనకు వెళితే ఈ నెల 14వరకు కోర్టుకు హాజరు కావాలని గతంలోనే సీబీఐ కోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే.

## నక్కలగండి పూర్తికాక తీవ్ర ఇబ్బందులు

### సాగర్ తలాపున ఉన్నా నీటి గోస తప్పడం లేదు

### నక్కలగండి నిర్వాసితులతో కవిత సమావేశం



నల్గొండ **నవంబర్11ప్రజావినికిడి, ):** నాగార్జున సాగర్ ప్రాజెక్టు తల మీద ఉన్నా నల్గొండ జిల్లాలోని కొన్ని మండలాలకు ఇప్పటికీ నీరు అందడంలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని నక్కలగండి ప్రాజెక్టు సందర్శించి నిర్వాసితులతో మాట్లాడారు. కేసీఆర్ గత ఉప ఎన్నికల ముందు నెల్లికల్ లిఫ్ట్ పనులు ప్రారంభించినా అప్పటి జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి ఏడాదిలో పూర్తి చేస్తామని లేకుంటే రాజీనామా చేస్తామని వాగ్దానం చేశారని గుర్తుచేశారు. అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం నెల్లికల్ లిఫ్ట్ ప్రాజెక్ట్ ను పూర్తి చేయకపోవడం దారుణమని చెప్పారు. పత్తి రైతులు గత ప్రభుత్వంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అమ్ముకున్నారని.. పత్తి రైతుల కోసం సీసీఐ నిబంధనలు సడలించాలని డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లాలో అధికంగా ఉన్న పత్తి రైతుల కష్టాలు జిల్లా మంత్రులకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రతి పక్ష పార్టీ నేతలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మునిగిపోయారు తప్ప ప్రజల కష్టాలు పట్టడం లేదని దుయ్యబట్టారు. ఎన్టీఆర్ హయాంలో రూపకల్పన చేసిన ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు ఆధారంగా నక్కల గండి ప్రాజెక్ట్ కట్టాలని నిర్ణయించారు. 2009లో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం 545 కోట్లతో ప్రాజెక్ట్ ప్రణాళిక సిద్ధం చేసింది. అప్పటికీ తెలంగాణ ఉద్యమం సాగుతుండటంతో పనులు జరగలేదు. తెలంగాణ వచ్చే వరకు కూడా ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ పనులు నత్తనడకన సాగాయి. తెలంగాణ వచ్చాక 8 కిలోమీటర్ల వరకు టన్నెల్ తవ్వే ప్రయత్నం జరిగింది. కానీ సాంకేతిక కారణాలతో ప్రాజెక్ట్ పనులను ఆపాల్సి వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సాంకేతిక లోపాలను పట్టించుకోలేదు. దాంతో పెద్ద ప్రమాదం జరిగి 8 మంది చనిపోయారు. ఇప్పటికి నక్కల గండి సహా మరో రెండు తాండాల ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. మొథ్యా తాండా ప్రజల పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. అసలు ఈ ప్రభుత్వం ఎస్ఎల్ బీసీని ఎప్పుడు పూర్తి చేస్తుందో చెప్పాలి' అని కవిత డిమాండ్ చేశారు.

-------------------

## నవీన్ యాదవ్‌కు భారీ మెజార్టీ

### తిరుగులేని ఆధిక్యంతో కాంగ్రెస్ విజయం

### క్షేత్రస్థాయిలో పరిస్థితులు గమనించాం

### పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ధీమా



హైదరాబాద్, **నవంబర్11ప్రజావినికిడి,** ):జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో...కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు భారీ మెజారిటీ వస్తుందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ తిరుగులేని ఆధిక్యంతో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పోలింగ్ జరిగిన తీరు, క్షేత్ర స్థాయిలో తమ పార్టీ కార్యకర్తలు, నాయకులు చెబుతున్న సమాచారం మేరకు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు భారీ మెజారిటీ వస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ సరళిపై ఆయన స్పందించారు. చాలా ప్రశాంతంగా ఉప ఎన్నిక జరిగిందన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున తమ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతు ఇచ్చినట్లు క్షేత్రస్థాయి పరిస్థితులు స్పష్టం చేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, అభ్యర్థికి మద్దతు ఇచ్చినట్లుగా అక్కడ ఉన్న తమ నాయకుల ద్వారా తెలుస్తోందని పేర్కొన్నారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ మహేశ్ కుమార్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... రెగ్యులర్‌గా పర్యవేక్షిస్తూ అందరికీ సలహాలు, సూచనలు ఇస్తూ ముందుకు నడిపించారని కొనియాడారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, మహిళ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ విభాగాలతోపాటు సీనియర్ నాయకులు అందరూ ప్రభుత్వ పథకాలను జనంలోకి తీసుకెళ్లడంలో విజయవంతం అయ్యారన్నారు. తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉండటంతో.. తమ అభ్యర్థికి పెద్ద ఎత్తున మద్దతు ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. భారీ మెజారిటీతో తమ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# ఢిల్లీ పేలుళ్లకు 3 గంటల ముందే 'రెడ్డిట్'లో పోస్ట్..

# వైరల్ అవుతున్న విద్యార్థి హెచ్చరిక!

**ఎర్రకోట వద్ద భారీ భద్రతపై అనుమానం వ్యక్తం చేసిన 12వ తరగతి విద్యార్థి**

**సాయంత్రం 4 గంటలకు పోస్ట్**

**రాత్రి 7 గంటల సమయంలో కారు బాంబు పేలుడు**



**ఢిల్లీనవంబర్11ప్రజావినికిడి,**
దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుళ్లకు సంబంధించి ఒక ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ దుర్ఘటన జరగడానికి కేవలం మూడు గంటల ముందు, ఒక విద్యార్థి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'రెడ్డిట్'లో పెట్టిన పోస్ట్ ఇప్పుడు తీవ్ర కలకలం రేపుతోంది. పేలుడు జరిగిన ప్రదేశంలో భారీగా భద్రతా బలగాలను మోహరించడంపై అతను ఆ పోస్ట్‌లో అనుమానం వ్యక్తం చేశాడు.
12వ తరగతి చదువుతున్నట్లు చెప్పుకున్న ఒక విద్యార్థి, సాయంత్రం 4 గంటల సమయంలో 'ఢిల్లీలో ఏదో జరగబోతోందా?' అంటూ ఒక పోస్ట్ పెట్టాడు. "నేను ఇప్పుడే స్కూల్ నుంచి వచ్చాను. ఎర్రకోట, మెట్రో స్టేషన్ల వద్ద ఎన్నడూ లేనంతగా పోలీసులు, ఆర్మీ సిబ్బంది, మీడియా కనిపిస్తున్నారు. మెట్రోలో ప్రయాణిస్తున్నప్పుడు కూడా నేను ఇంతమంది సైన్యాన్ని ఎప్పుడూ చూడలేదు. అసలు ఇక్కడ ఏం జరుగుతోంది?" అని ఆ పోస్ట్‌లో ప్రశ్నించాడు.
రాత్రి 7 గంటల ప్రాంతంలో అదే ప్రాంతంలో పేలుడు పదార్థాలతో నింపిన హ్యుందాయ్ ఐ20 కారు పేలిపోయిన తర్వాత, ఈ పోస్ట్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యింది. ఘటన జరగబోయే ప్రదేశం, సమయం విషయంలో ఇంత కచ్చితంగా అనుమానం వ్యక్తం చేయడంపై నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. "అతను మనల్ని తెలియకుండానే హెచ్చరించడానికి ప్రయత్నించాడు", "అతను కచ్చితమైన ఆలోచనతో భవిష్యత్తును అంచనా వేశాడు" అంటూ కామెంట్లు పెడుతున్నారు.
సుభాష్ మార్గ్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద జరిగిన ఈ పేలుడు ఘటనపై ఉగ్రవాద కోణంలో విచారణ జరుగుతోంది. అదే రోజు ఫరీదాబాద్‌లో ఉగ్రవాద ముఠాకు చెందిన పలువురు అనుమానితులను అరెస్ట్ చేసిన నేపథ్యంలో ఈ కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ ఘటనపై స్పందిస్తూ, అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు జరుపుతామని తెలిపారు. ఎన్ఐఏ, ఇంటెలిజెన్స్ బ్యూరో, ఢిల్లీ పోలీసుల యాంటీ-టెర్రర్ విభాగం సంయుక్తంగా ఈ కేసును విచారిస్తున్నాయని ఆయన ధృవీకరించారు.

# యువత భవిష్యత్ కోసమే కూటమి కృషి

**సంస్థల ఏర్పాటుతో యువతకు ఉద్యోగావకాశాలు**

**గూగుల్ రాకతో మారనున్న ఎపి ముఖచిత్రం: కేశవ్**



అనంతపురం,**నవంబర్11ప్రజావినికిడి,** :
యువత భవిత కోసమే రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. సెరికల్చర్ కార్యాలయ ప్రాంగణంలో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌కు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం పయ్యావుల మాట్లాడుతూ.. ఈనెల 13, 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే వ్యాపార భాగస్వామ్య సదస్సుకు 51 దేశాల నుంచి వస్తున్నారని.. ఒప్పందాలు జరుగుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన దుర్మార్గాలను అధిగమించి చంద్రబాబు నాయుడు బ్రాండ్ చూసి లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయన్నారు. గూగుల్ సంస్థ అమెరికా తర్వాత ఏపీలో అతిపెద్ద పెట్టుబడి పెట్టిందని చెప్పుకొచ్చారు. కేవలం చంద్రబాబు బ్రాండ్‌తోనే ఇక్కడికి వచ్చినట్లు మంత్రి తెలిపారు.గతంలో మైక్రోసాఫ్ట్ తెస్తే యువతకు ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగాలు వచ్చాయని గుర్తుచేశారు. తాజాగా ఏఐ వచ్చాక గూగుల్ డేటా సెంటర్ వస్తోందన్నారు. గూగుల్‌తో పాటు ఏఐని వాడుకునే ఇతర పరిశ్రమలు పెద్ద ఎత్తున వస్తున్నాయని అన్నారు. ఇది మూడుతరాల వారిని అదుకుంటుందని తెలిపారు. జగన్ చెప్పినట్లు నాలుగు రేకులు వేసే షెడ్ కాదని వ్యాఖ్యలు చేశారు. విశాఖ ప్రపంచంలోనే పెద్ద డేటా సెంటర్ కాబోతోందన్నారు. భవిష్యత్‌తరాలు ఎలా బాగుపడతాయని జగన్ ఆలోచిస్తే బాగుంటుందని హితవు పలికారు. హంద్రీనీవాలో అన్ని పంపులు పని చేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. వీలైనన్ని ఎక్కువ నీరు వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. రైతులు బాగుంటే.. పరిశ్రమలు వస్తే... రాష్ట్ర ఎకానమీ బాగుంటుందని అభిప్రాయపడ్డారు. అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నామన్నారు. రేపు విశాఖలో అద్భుతాలు జరగబోతున్నాయన్నారు. గతంలో కార్పొరేట్ సంస్థలు ఇక్కడికి వచ్చేందుకు భయపడ్డాయన్నారు. కానీ నేడు పెట్టుబడులు పెట్టండి... ఉద్యోగాలు ఇవ్వండని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ అడుగుతున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.
-----

# ఆజాద్‌కు నివాళి అర్పించిన చంద్రబాబు



అమరావతి,**నవంబర్11ప్రజావినికిడి,**
స్వాతంత్ర్య సమరయోధులు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా పలువురు ప్రముఖులు నివాళి అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ క్రమంలోనే మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కి నివాళి అర్పించారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ట్వీట్ పెట్టారు. సంస్కరణలతో దేశ విద్యా వ్యవస్థకు పునాది వేసిన స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పిస్తున్నానని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. విద్య, శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ జాతీయ విద్యా దినోత్సవ, మైనార్టీ సంక్షేమ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు సీఎం చంద్రబాబు.

# అమరావతిలో ఎం.ఎస్.కె ప్రసాద్ అంతర్జాతీయ క్రికెట్ అకాడమీ.. ఘనంగా భూమి పూజ



అమరావతి,**నవంబర్11ప్రజావినికిడి,**
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా కీలక అడుగు పడింది. భారత క్రికెట్ జట్టు మాజీ చీఫ్ సెలెక్టర్ ఎం.ఎస్.కె ప్రసాద్ ఆధ్వర్యంలో "ఎం.ఎస్.కె ప్రసాద్ ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడమీ" ఏర్పాటు కానుంది. ఈ అకాడమీ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.కె ప్రసాద్, ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మెరికల్లాంటి యువ క్రీడాకారులను దేశానికి అందించడమే లక్ష్యంగా ఈ అకాడమీని స్థాపిస్తున్నట్లు ఆయన తెలిపారు.
సుమారు 12 ఎకరాల విస్తీర్ణంలో ఈ క్రికెట్ అకాడమీని నిర్మించనున్నారు. ఇది కేవలం శిక్షణా కేంద్రంగానే కాకుండా, ప్రపంచ స్థాయి క్రీడా సముదాయంగా అభివృద్ధి చెందుతుందని ఎం.ఎస్.కె వివరించారు. ఈ అకాడమీ ద్వారా స్థానిక క్రికెటర్లలోని ప్రతిభను పెంపొందించి, వారికి మెరుగైన అవకాశాలు కల్పిస్తామని ఆయన అన్నారు. అమరావతిలో క్రీడా మౌలిక వసతులను బలోపేతం చేయడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ సమీకృత క్యాంపస్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రికెట్ మైదానం, పలు ప్రాక్టీస్ గ్రౌండ్లు, అత్యాధునిక శిక్షణా సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. ఆధునిక నెట్లతో పాటు క్రీడాకారుల సామర్థ్యాన్ని విశ్లేషించే సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఇండోర్ ట్రైనింగ్ అకాడమీ దీని ప్రత్యేకత. క్రీడలతో పాటు విద్యకు ప్రాధాన్యతనిస్తూ అంతర్జాతీయ రెసిడెన్షియల్ పాఠశాలను కూడా ఇక్కడే నిర్మించనున్నారు. క్రీడాకారులు, సందర్శక జట్ల కోసం ప్రత్యేక వసతి, హాస్టల్ సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. స్థానిక టోర్నమెంట్ల నిర్వహణ కోసం మినీ క్రికెట్ స్టేడియం, అత్యాధునిక జిమ్, ఫిజియోథెరపీ, పునరావాస కేంద్రాలు కూడా ఈ ప్రాజెక్టులో భాగంగా ఉంటాయి. అమరావతిని ఒక క్రీడా కేంద్రంగా మార్చే లక్ష్యంతో సీఆర్డీఏ ఈ అకాడమీ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలను అందిస్తోంది.

# డాక్టర్ ఉమర్ సూత్రధారిగా గుర్తింపు

**పేలుడులో అమోనియం నైట్రేట్ వాడినట్లు అనుమానం**

**ఎలా పేల్చాడన్న దానిపై ఆరా తీస్తున్న భద్రతా బలగాలు**



న్యూఢిల్లీ,**నవంబర్11ప్రజావినికిడి,**
ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు పేలుడు ఘటనకు చెందిన దర్యాప్తు కొనసాగుతున్నది. సూసైడ్ బాంబర్ డాక్టర్ ఉమర్ ఎలా ఆ కారును పేల్చి ఉంటాడని ఆరా తీస్తున్నారు. అయితే అమోనియం నైట్రేట్ ఫ్యూయల్ ఆయిల్‌ను వాడడం వల్లే భారీ స్థాయిలో పేలుడు జరిగినట్లు అంచనా వేస్తున్నారు. హై ఇంటెన్సిటీ బ్లాస్ట్‌కు ఏఎన్ఎఫ్‌వోనే కారణం కావొచ్చు అని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే పేలుడు ఘటన జరిగిన సమీపంలో అమోనియం నైట్రేట్ ఆనవాళ్లను ఫోరెన్సిక్ అధికారులు గుర్తించారు. ఫిదాయిన్ తరహాలో ఆత్మహుతి దాడికి పాల్పడ్డాడు. ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్‌లో డాక్టర్ ఉమర్ పాత్ర ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఆ సిటీలోని పలు ప్రదేశాల నుంచి సుమారు 2900 కేజీల ఆర్డీఎక్స్‌ను సోమవారం రికవరీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఎర్రకోట్ సమీపంలో కారు పేలిన సమయంలో.. దాంట్లో ఉమర్ ఒక్కడే ఉన్నట్లు క్లారిటీ ఇచ్చారు. అమోనియం నైట్రేట్ చాలా శక్తివంతమైన పేలుడు పదార్థాం. దీన్ని సాధారణంగా పరిశ్రమ పేలుళ్లకు వినియోగిస్తుంటారు. గతంలో ఉగ్రవాదులు పలుమార్లు ఈ రసాయనాన్ని వాడారు. ఐఈడీల్లో దీన్ని వినియోగించినట్లు తెలుస్తున్నది. శక్తివంతమైన పేలుడు ధాటికి పలు మీటర్ల దూరంలో ఉన్న వాహనాల అద్దాలు కూడా పగిలిపోయాయి. చాలా దూరంలో ఉన్న బిల్డింగ్‌ల్లోనూ ఆ శబ్దం వినిపించింది. టెర్రర్ మాడ్యూల్‌తో లింకున్న ఇద్దరు డాక్టర్లను పట్టుకోవడంతో.. భయాందోళనకు గురైన డాక్టర్ ఉమర్ ఈ పేలుడుకు పాల్పడి ఉంటాడని అంచనా వేస్తున్నారు.

# కృష్ణా జిల్లాలో ఘోర ప్రమాదం..

**ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు యువకుల మృతి**



మచిలీపట్నం**నవంబర్11ప్రజావినికిడి,**
ఉయ్యూరు-మచిలీపట్నం జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. మరో యువకుడు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనతో మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.
వివరాల్లోకి వెళితే.. గండిగుంట సమీపంలో వేగంగా వెళుతున్న ఓ కారు అదుపుతప్పి రహదారి పక్కన బోల్తా పడింది. ప్రమాద తీవ్రతకు కారు నుజ్జునుజ్జయ్యింది. ఈ దుర్ఘటనలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.మృతులను కుందేరు గ్రామానికి చెందిన చింతయ్య (17), రాకేశ్ బాబు (24), ప్రిన్స్ (24)గా గుర్తించారు. తీవ్రంగా గాయపడిన మరో వ్యక్తిని తక్షణమే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అతివేగం కారణంగానే డ్రైవర్ నియంత్రణ కోల్పోయి ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. స్థానికులు కూడా ఇదే విషయాన్ని చెబుతున్నారు.ఈ ప్రమాదంతో జాతీయ రహదారిపై కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి, వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు మృతి చెందడంతో కుందేరులో విషాదఛాయలు అలముకున్నాయి.

# ప్రజలు అప్రమత్తం కావాలి.



**నవంబర్11ప్రజావినికిడి,**
ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటన ద్వారా ఇస్లామిక్ టెర్రరిస్ట్ ముష్కరులు మరోమారు భారత్‌కు సవాల్ విసిరారు. మన పక్కనే ఉంటూ, మనతోనే తిరుగుతున్న ముష్కరులు మనలను మట్టుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దేశ ప్రజలు గుర్తించాలి. ఇది ఏ ఢిల్లీలోనో లేదా గతంలో ముంబైలోనే జరిగిందని, మనకు సంబంధం లేదని మిన్నకుంటే పొరపాటు. ఉగ్రవాదులను గుర్తించి, వారి నుంచి భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్న గంటల్లోనే ఎర్రకోట వద్ద మారణహోమం సృష్టించారు. ఈ ఘటన జాతి యావత్తునూ ఉలిక్కిపడేలా చేసింది. పుల్వామా దాడి తరవాత పాక్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టినప్పటి నుంచి ఇలాంటిది ఏదో ఉగ్రదాడి తప్పదన్న సంకేతాలు వస్తూనే ఉన్నాయి. ఈ దేశంలో కొందరు ఉగ్రవాదులకు ఆశ్రయమివ్వడం, కొందరు ఉగ్రవాదుల తో లింకు పెట్టుకుని ఉగ్రదాడులకు పాల్పడు తున్నారు. ఉగ్రవాదుల నుంచి రాబట్టిన సమాచారం మేరకు హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన ఓ ముష్కరుడి గురించి ప్రజలు తెలుసుకోవాలి. సామూహికంగా ప్రజలను అంతం చేసే ప్రణాళిక ఉన్నట్లు వెల్లడించారు. అందులో మంచినీళ్లలో లేదా ప్రసాదాల్లో విషం కలిపి చంపే అతిపెద్ద కుట్ర దాగివుంది. అందువల్ల ప్రతి ఒక్కరూ పక్కవాడిని గమనిస్తూ ఉండండింది. ముఖ్యంగా ఎక్కడ ఇస్లామిక్ తీవ్రవాదులు ఉన్నారో అన్న విషయంలో ఏమరుపాటుతో ఉండాలి. గ్రామస్థాయి నుంచే ప్రజలు అప్రమత్తం కావాలి. ఎవరు ఎక్కడికి వెళుతున్నారు..ఏం చేస్తున్నారో కన్నేయాలి. ప్రజలే నిఘా పెట్టాలి. ఇది కేవలం పోలీసుల పని అని సరిపెట్టుకుండా మనమంతా నిత్యజాగరూకతతో ఉండాలి. ఈ క్రమంలో ప్రజలు ఇకనుంచి నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిందే. ఇస్లామిక్ టెర్రరిస్టులు ఎప్పుడు ఎలా ఉంటారో..ఎక్కడి నుంచి వస్తారో తెలియదు. ఎందుకంటే డాక్టర్లంటే ప్రాణాలు కాపాడాల్సిన వృత్తిలో ఉన్నవారు. వారే మతం ముసుగులో మారణకాండకు పాల్పడ్డారు. వైద్యవృత్తి స్వీకరించి ప్రాణాలు కాపాడుతామని ప్రమాణం చేసిన వారు మతం ముందు ఇదంతా ఒట్టిదే అని రుజువు చేశారు. తమకు ప్రాణ్యాలు తీయడం ఓ లెక్క కాదని రుజువు చేశారు. ఇలా ఇప్పుడు ఎక్కడెక్కడ ఎవరెవరు ఉన్నారన్నది నిఘా సంస్థల వేటలో తెలియనుంది. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే ప్రకటించారు. ఇది పాక్ ప్రేరేపిత, ఇస్లామిక్ టెర్రరిజం అని గుర్తించాలి. ఈ దేశం గడ్డపై మారణహోమం సృష్టిస్తున్న కొందరు దేశం ఏమయిన ఆఫర్వాలేదు..తన పక్కవాడు చనిపోయినా ఫర్వాలేదన్న మతం ముసుగులో పని చేస్తున్నాడు. ఢిల్లీ ఎర్రకోట ఘటన సాయంత్రం దాదాపు 7 గంటల ప్రాంతంలో సుభాష్ మార్గ్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఓ కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 12 మంది ప్రాణాలు కోల్పోయారు. 20 మందికిపైగా గాయపడ్డారు. పలు వాహనాలు దెబ్బతిన్నాయి. సమాచారం అందిన 10 నిమిషాల్లోనే దిల్లీ క్రైమ్ బ్రాంచ్, స్పెషల్ బ్రాంచ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఎన్ఎస్‌జీ, ఎన్ఐఏ, ఫోరెన్సిక్ బృందాలు సమగ్ర దర్యాప్తు ప్రారంభించాయి. సమీపంలోని అన్ని సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. అన్ని ఆధారాలు సేకరిస్తున్నారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తున్నారు. వాస్తవాల ను ప్రజల ముందు ఉంచుతాం అని కేంద్రహోంమంత్రి అమిత్ షా తెలిపారు. చంపేవారికి మతం తప్ప మరోటి లేదు. వారు మతం పేరుతో భారతదేశాన్ని భస్మీపటలం చేయడం లేదా...ఇక్కడున్న వారిని అంతం చేయడానికి వెనకాడరని ఇప్పటి వరకు జరిగిన వందల పేలుళ్లు రుజువు చేశాయి. మొన్నటిమొన్న పహల్గామ్‌లో మతం పేరుతో హత్యాకాండకు తెగించారు. ఇప్పుడు ఢిల్లీలో బాంబ్ పేల్చారు. సామూహిక మారణ కాండకు తెగించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రజలు ఆహారం కొనడం మొదలు, మంచినీళ్లు తెచ్చుకుని తాగే వరకు అంతటా అనుమానంగానే చూడాలి. అనుమానంతోనే అడుగు బయటకు పెట్టాలి. ఏమూలన ఉగ్రమూకలు ఎలాంటి దురాగతాలకు పాల్పడుతారో కన్నేసి ఉంచాలి. ఇకపోతే దిల్లీలోని ఎర్రకోట సమీపంలో కారు పేలుడుతో ఘటనాస్థలంలో భీతావహ పరిస్థితులు నెలకొన్నాయి. పేలుడు ధాటికి పలువురి శరీర భాగాలు ఛిద్రమై..రోడ్డు, వాహనాలపై చెల్లాచెదురుగా పడినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడిం చారు. పెద్దఎత్తున మంటలు చెలరేగినట్లు చెప్పారు. అనేక వాహనాలు ధ్వంసమయ్యాయి. సమీపంలో ఉన్న మెట్రో స్టేషన్‌లోని దుకాణాల అద్దాలూ కూడా పగిలిపోయాయంటే ఎంతటి పేలుడు పదార్థాలు వాడోరో అర్థం చేసుకోవాలి. ఆ సమయంలో అందరూ ప్రాణభయంతో హాహాకారాలు చేస్తూ పరుగులు పెట్టారు.భవనాలు కంపించేంత స్థాయిలో పేలుడు తీవ్రత ఉందని ఓ దుకాణదారు తెలిపాడు. తాను నిలబడిన దుకాణం వణికిపోయింది. కిలోమీటరు దూరం నుంచే పేలుడు తీవ్రత గుర్తించారు. ఈ క్రమంలో పాఠశాలలు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు, ప్రార్థనా మందిరాలు ఇలా...ప్రతీచోటా అనుమానంగా ఉండాల్సిందే. అప్రమత్తంగా ఉండాల్సిందే. రైల్వే స్టేషన్లు, బస్ టెర్మినల్స్‌తో పాటు, ఢిల్లీ మెట్రో స్టేషన్లలో భద్రతా సంస్థలు నిఘా వేశాయి. పుకార్లను నమ్మకూడదని.. ఏదైనా అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు కనిపించినా వెంటనే సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. పోలీసులకు అనుమానలపై సమాచారం చేరవేస్తూనే ఉండాలి. ప్రజలే విజిలెన్స్ పాత్రను పోషించాలి. అప్పుడే మనచుట్టూ ఉన్న ముష్కరులు ఎవరో గుర్తు పట్టగలం. వారి నుంచి మనలను మనం, చివరకు దేశాన్ని రక్షించుకోలగం. భారతీయులంతా అప్రమత్తంగా లేకుంటే భారీ ప్రాణ నష్టాలను చవిచూస్తామని గుర్తించి ముందుకు సాగాలి.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## నిర్మాత బెల్లంకొండ సురేశ్‌పై భూకబ్జా కేసు.. ఫిల్మ్‌నగర్‌లో కలకలం



ప్రముఖ టాలీవుడ్ నిర్మాత బెల్లంకొండ సురేశ్‌పై భూకబ్జా ఆరోపణలతో కేసు నమోదైంది. హైదరాబాద్‌లోని ఖరీదైన ఫిల్మ్‌నగర్ ప్రాంతంలో తన ఇంటిని సురేశ్, ఆయన అనుచరులు అక్రమంగా ఆక్రమించుకున్నారని ఆరోపిస్తూ శివ ప్రసాద్ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటన సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే.. ఫిల్మ్‌నగర్ రోడ్ నం.7లో ఉన్న తన ఇంటికి శివ ప్రసాద్ తాళం వేసి, కొంతకాలంగా బంధువుల వద్ద ఉంటున్నారు. ఇదే అదనుగా భావించిన బెల్లంకొండ సురేశ్, తన మనుషులతో కలిసి ఇంటి తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా ఇంట్లోని ఫర్నిచర్‌తో పాటు ఇతర సామగ్రిని ధ్వంసం చేసి, గోడలను పాడుచేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కొన్నాళ్ల తర్వాత ఇంటికి తిరిగి వచ్చిన శివ ప్రసాద్, లోపలి దృశ్యాలు చూసి దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ విషయంపై మాట్లాడేందుకు తన సిబ్బందిని బెల్లంకొండ సురేశ్ ఇంటికి పంపగా, అక్కడ తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుందని, వారిపై దాడికి కూడా ప్రయత్నించారని ఆయన వివరించారు. శివ ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఫిల్మ్‌నగర్ పోలీసులు.. బెల్లంకొండ సురేశ్‌పై బీఎన్ఎస్ 329(4), 324(5), 351(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే, ఈ తీవ్ర ఆరోపణలపై బెల్లంకొండ సురేశ్ వైపు నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# ‘రాబందు’ సినిమా ట్రైలర్ విడుదల చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ప్రీతి నిగమ్, రామ్, భాను ప్రసాద్, సురేశ్ రాజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న కొత్త చిత్రం ‘రాబందు’. జయశేఖర్ కల్లు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా ట్రైలర్‌ను తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విడుదల చేశారు. పులిజాల ఫిల్మ్స్ పతాకంపై పులిజాల సురేశ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సినిమా విడుదలకు సిద్ధమైన నేపథ్యంలో చిత్ర యూనిట్ ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది.

ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి ట్రైలర్‌ను ఆవిష్కరించి చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ దర్శకుడు సముద్ర ఒక లిరికల్ సాంగ్‌ను విడుదల చేయగా, నటి ప్రీతి నిగమ్ టీజర్‌ను లాంచ్ చేశారు. ఈ వేడుకలో సెన్సార్ బోర్డు సభ్యులు ఉపేంద్ర, రేణు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా దర్శకుడు జయశేఖర్ కల్లు మాట్లాడుతూ.. “సమాజంలో జరుగుతున్న కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా భారీ యాక్షన్ నేపథ్యంలో ‘రాబందు’ చిత్రాన్ని నిర్మించాం. మా సినిమా ట్రైలర్‌ను మంత్రి కోమటిరెడ్డి గారు విడుదల చేయడం చాలా సంతోషంగా ఉంది. నిర్మాత సురేశ్ గారు నాపై నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చారు. సినిమా అద్భుతంగా వచ్చింది. నటీనటులు, సాంకేతిక నిపుణుల సహకారంతోనే ఇది సాధ్యమైంది. త్వరలో విడుదల కానున్న మా చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలని కోరుతున్నాను” అని తెలిపారు. అనంతరం దర్శకుడు సముద్ర మాట్లాడుతూ.. “దర్శకుడు జయశేఖర్ నాకు మంచి స్నేహితుడు. ఇది ఆయనకు నాలుగో సినిమా. ‘యానిమల్’ సినిమా లాగే



‘రాబందు’ అనే టైటిల్ చాలా మాస్‌గా, వైలెంట్‌గా ఉంది. టైటిల్‌కు తగ్గట్టే సినిమా కూడా ఉంటుందని ఆశిస్తున్నా. ఈ చిత్రం నటీనటులతో పాటు నిర్మాత, దర్శకుడికి మంచి విజయాన్ని అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను” అన్నారు. ఆయన వ్యాఖ్యలతో సినిమాపై ఆసక్తి పెరిగింది.



# ఇకపై అలాంటి పాత్రలు చేయను
## : మీనాక్షి చౌదరి

టాలీవుడ్‌లో వరుస అవకాశాలతో దూసుకెళుతున్న యువ హీరోయిన్ మీనాక్షి చౌదరి తన కెరీర్ విషయంలో ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. భవిష్యత్తులో పిల్లల తల్లిగా కనిపించే పాత్రలు చేయబోనని ఆమె తేల్చి చెప్పారు. ‘హిట్ 2’ చిత్రంతో భారీ విజయాన్ని అందుకుని, ఆపై ‘గుంటూరు కారం’లో మహేశ్ బాబు సరసన మెరిసిన ఈ బ్యూటీ, ప్రస్తుతం ఇండస్ట్రీలో బిజీగా రాణిస్తున్నారు.

ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన మీనాక్షి, తన సినీ ప్రయాణం గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. “దుల్కర్ సల్మాన్‌తో కలిసి నటించిన ‘లక్కీ భాస్కర్’ సినిమాలో కథ నచ్చడం వల్లే తల్లి పాత్రలో కనిపించాను. అయితే భవిష్యత్తులో అలాంటి పాత్రలు వస్తే మొహమాటం లేకుండా ‘నో’ చెబుతాను. నటిగా ఎలాంటి పాత్ర అయినా చేయాలి, కానీ కొన్ని పరిమితులు పెట్టుకోవడం అవసరం” అని ఆమె స్పష్టం చేశారు. సీనియర్ హీరోలతో కలిసి నటించడం తనకు ఇబ్బంది కాదని, దానిని ఒక కొత్త జానర్‌గా భావిస్తానని ఆమె పేర్కొన్నారు.

‘ఇచ్చట వాహనములు నిలుపరాదు’ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన మీనాక్షి, ‘హిట్ 2’తో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ అగ్ర హీరోల సరసన నటిస్తున్నారు. ప్రస్తుతం ఆమె మెగాస్టార్ చిరంజీవితో కలిసి ‘విశ్వంభర’ చిత్రంలో నటిస్తున్నారు. “చిరంజీవి గారితో చేస్తున్న విశ్వంభర సినిమా నా కెరీర్‌లో ఒక స్పెషల్ చాప్టర్‌గా నిలిచిపోతుందనే నమ్మకం ఉంది” అని ఆమె ధీమా వ్యక్తం చేశారు. అలాగే, వెంకటేశ్‌తో కలిసి నటిస్తున్న ‘సంక్రాంతికి వస్తున్నాం’ సినిమా షూటింగ్‌ను కూడా ఎంతో ఆస్వాదించానని తెలిపారు.

తనపై వచ్చే రూమర్ల గురించి కూడా మీనాక్షి స్పందించారు. “నా గురించి ఏదైనా విషయం చెప్పాలంటే నేనే స్వయంగా చెబుతాను. నాకు సోషల్ మీడియా ఉంది. కాబట్టి అనవసరమైన వదంతులను ఎవరూ సృష్టించాల్సిన పనిలేదు” అంటూ పుకార్లకు ఘాటుగా సమాధానమిచ్చారు.

## చై-అఖిల్‌కి ఆ ధైర్యం లేదు: నాగ్



ఆర్జీవీ తెరకెక్కించిన కల్ట్ క్లాసిక్ %-%శివ%-% దాదాపు 36 ఏళ్ల తర్వాత థియేటర్లలో రీరిలీజవుతున్న సంగతి తెలిసిందే. 4కేలో రీమాస్టర్ చేసిన వెర్షన్ ను డాల్బీ సౌండ్ తో సినిమా నవంబర్ 14న విడుదలకు సిద్ధంగా ఉంది. తాజాగా ప్రీమియర్ వీక్షించిన తరవాత దీనికి అద్భుత స్పందనలు వస్తున్నాయని చిత్రబృందం వెల్లడించింది. ప్రత్యేక ప్రీమియర్ వీక్షించిన నాగార్జునకు మూడు ఆసక్తికర ప్రశ్నలు ఎదురయ్యాయి. వీటిలో నాగచైతన్య, అఖిల్ ఈ సినిమాను ఎప్పుడైనా రీమేక్ చేయాలని అనుకున్నారా? అని ప్రశ్నించగానే, అందుకు వారికి ధైర్యం లేదని నాగార్జున నవ్వేసారు. ఈ సినిమాను తనకు ఇచ్చిన ఆర్జీవీకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇది లైఫ్ లో ఒకసారి మాత్రమే ఎదురయ్యే అనుభవం. నాన్న (ఏఎన్నార్) గారు ఈ సినిమా చూసిన రెండు రోజుల తర్వాత నన్ను డ్రైవ్ కి తీసుకెళ్లి సినిమా పెద్ద హిట్! అని అన్నారు... అని తెలిపారు. సినిమా చూసాక రకరకాల కామెంట్లు విన్నానని నాగ్ నాటి విషయాలను గుర్తు చేసుకున్నారు. రీమాస్టర్ వెర్షన్ చూసాక మళ్లీ కొత్త సినిమా చూస్తున్నానా? అన్న ఫీలింగ్ కలిగిందని నాగ్ అన్నారు. ఇదే వేదికపై చిత్ర దర్శకుడు ఆర్జీవీకి కొన్ని ఆసక్తికర ప్రశ్నలు ఎదురయ్యాయి. మరోసారి నాగార్జునతో కలిసి పనిచేస్తారా? అని ప్రశ్నించగా.. నేను మరొక సినిమా కోసం నాగార్జునను సంప్రదించాలంటే, హిట్ ఇచ్చిన తర్వాతే అలా చేస్తానని అన్నారు. 90లలో శివ ట్రెండ్ సెట్టర్ మూవీగా నిలవడంలో ఆర్జీవీ దర్శకత్వ ప్రతిభతో పాటు, నాగార్జున, రఘువరణ్ ల నటన, ఇళయరాజా మ్యూజిక్ కలిసొచ్చాయి. తన తొలి సినిమాతోనే ఆర్జీవీ మ్యాజిక్ మొదలైంది. ఈ సినిమాలో సైకిల్ చైన్ సీన్ ని నాగార్జునతో ఎలా చేయించానో ... దానిని ఎలా అంగీకరించాడో ఆశ్చర్యంగా ఉందని ఆర్జీవీ అన్నాడు. శివ చిత్రం నాగార్జునకు అంకితం అని అన్నారు. నేను రాత్రి అనే చిన్న సినిమా చేయాలనుకున్నప్పుడు నాగార్జున కోసం కథ రాయమన్నారు నిర్మాత వెంకట్. అప్పటికి నేను బ్రూస్ లీ %-%రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్%-% చిత్రాన్ని 50వ సారి చూసాను. ఆయనకు అంతటి అభిమానిని.. ఆ సినిమాలో రెస్టారెంట్ బ్యాక్ డ్రాప్ ని శివ కోసం కాలేజీ నేపథ్యంలో ఉపయోగించానని వర్మ తెలిపారు. నా కాలేజీ అనుభవాలన్నిటినీ కలిపి 20నిమిషాల్లోనే వన్ లైన్ తో రెడీ అయ్యానని తెలిపారు.

# చిరంజీవి సినిమాలో ఐటెం సాంగ్..?



మహిళల శరీరాకృతి ఎప్పుడూ ఒకేలా ఉండదని, ఐదేళ్లకు ఓసారి మార్పులు జరుగుతుంటాయని ప్రముఖ నటి తమన్నా భాటియా పేర్కొన్నారు. ఎల్లప్పుడూ ఒకే శరీరాకృతితో కనిపించలేమని ఆమె వివరించారు. బరువు తగ్గేందుకు ఇంజెక్షన్లు వాడుతున్నారంటూ తనపై జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తూ తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. పదిహేనేళ్ల వయసు నుంచే తాను నటిస్తున్నానని తెలిపారు. అప్పుడు ఎలా ఉన్నానో ఇప్పటికీ అలాగే ఉన్నానని తాను భావిస్తున్నట్లు చెప్పారు. అయితే, సినిమాల్లోని పాత్రల కోసం ఒక్కోసారి బరువు పెరగడం, మరోసారి తగ్గడం చేయాల్సి వస్తుందని తమన్నా వివరించారు. చిన్న వయసులోనే సినిమాల్లోకి వచ్చానని, కెమెరాతో తన ప్రయాణం సాగుతోందని చెప్పారు. ఇందులో దాచిపెట్టడానికి ఏమీలేదన్నారు.

ఇటీవల కాలంలో తమన్నా స్పెషల్ సాంగ్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మారారు. ఆమె నటించిన ‘కావాలయ్య’, ‘డా డా డాస్’ వంటి పాటలు షేక్ చేశాయి. ఇప్పుడు అదే జోరుతో చిరంజీవి సినిమాలో కూడా మాస్ ఆడియన్స్‌కు అదిరిపోయే కిక్ ఇవ్వడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. చిరంజీవి లేటెస్ట్ మూవీ ‘మన శంకర వరప్రసాద్ గారు’లో స్పెషల్ సాంగ్ ఉండనుందని, అందులో మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా మెగాస్టార్‌తో కలిసి స్టెప్పులేయనున్నారని సమాచారం.

## ఓటీటీకి 100 కోట్ల సినిమా .. ‘డ్యూడ్’



ప్రేమకథలకు యూత్ ఆడియన్స్ సపోర్ట్ ఎప్పుడూ ఉంటుంది. ప్రేమకథలో ఫీల్ ఉండాలే గానీ, వాళ్లు ఆ కంటెంట్ కి కటౌట్ పెట్టేస్తారు. వందల కోట్ల వసూళ్లను ముట్టజెప్పేస్తారు. అలాంటి సినిమాల జాబితాలోనే ‘డ్యూడ్’ కూడా చేరిపోయింది. ప్రదీప్ రంగనాథన్ .. మమిత బైజు జంటగా నటించిన ఈ సినిమా, అక్టోబర్ 17వ తేదీన థియేటర్లకు వచ్చింది. 35 కోట్లతో నిర్మించిన ఈ సినిమా, చాలా తేలికగా 100 కోట్లను వసూలు చేసి పెట్టింది. కీర్తీశ్వరన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను, కొత్త కోణంలో ఆవిష్కరించారు. కథలోని కొత్త పాయింట్ యూత్ కి ఎక్కేసింది. అలాంటి ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ ఫ్లాట్ ఫామ్ పైకి రావడానికి సిద్ధమవుతోంది. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులను ‘నెట్ ఫ్లిక్స్’వారు దక్కించుకున్నారు. ఈ సినిమాను ఈ నెల 14వ తేదీ నుంచి స్ట్రీమింగ్ చేయనున్నారు. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన చేస్తూ పోస్టర్ ను కూడా వదిలారు. హీరో తన మేనమామ కూతురును ప్రేమిస్తాడు. ఆమెను పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంటాడు. ఆమె మనసులో మరొకరు ఉన్నారని తెలుసుకుంటాడు. వేరే కులానికి చెందిన వ్యక్తితో పెళ్లికి తన మేనమామ ఒప్పుకోడనే విషయం అతనికి తెలుసు. అప్పుడు అతను ఏం చేస్తాడు? ఫలితంగా ఎదురయ్యే పరిణామాలు ఎలా ఉంటాయి? అనేది కథ. ఐదు భాషల్లో ఓటీటీకి వస్తున్న ఈ సినిమాకి, ఈ వైపు నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందనేది చూడాలి

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613